
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 20, జూలై 2023 | 16 పేజీలు



## ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు దరఖాస్తులు

**-కలెక్టర్ పమేలా సత్పత్తి**

భువనగిరి ప్రభాతవార్త: ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆవిష్కరణల ద్వారా తమలోని సృజనాత్మకతను వెలికితీసే ఇంటింటా ఇన్నోవేటర్

2లో...



# కర్షకుల్లో.. హర్షం

2 లో..

**రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. జూన్ 9న మృగశిర కార్తె ప్రవేశించింది. నాటి నుండి నేటి వరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వానా కాలం వరి పంటల సాగు పరిస్థితి ఏమిటని మదనపడ్డారు. ఈ వానాకాలం పంట సాగు ఆలస్యమవుతుందని ఆవేదనకు గురయ్యారు. వర్షాలు కురుస్తాయా లేదా అనే సందేహం కూడా రైతులను వెంటాడింది. ఏది ఏమైనప్పటికీ వరుణ దేవుడు కరుణించడంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వ్యవసాయ భూముల్లో తేమ శాతం పెరిగింది.**

ప్రభాతవార్త, సూర్యాపేట

దుక్కులు దున్ని కరిగట్టు చేసి నాట్లు వేసుకునే అవకాశం కలిగింది. నారు మళ్లు 15 రోజుల క్రితమే సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో దుక్కులు దున్ని కరిగట్టు చేసే లోపు నార్లు చేతికొస్తాయి. వెంటనే నాట్లు వేయడానికి రైతులు సమాయాత్తం అవుతున్నారు. మరో మూడు రోజుల పాటు

**వర్షాల ప్రభావంతో చల్లబడిన వాతావరణం**

**రైతుల్లో వెల్లివిరిసిన ఆనందం**

**మెట్టపంటల రైతులకు ఉపశమనం**




## ఆధార్ నవీకరణకు గడువు.. పొడిగింపు

ప్రభాతవార్త-నల్లగొండ : ఆధార్‌కార్డు నవీకరణ(అప్‌డేషన్)కు గడువును కేంద్ర ప్రభుత్వం మరో మూడు నెలల పాటు పొడిగించింది. కార్డులు పొంది పదేళ్లు పూర్తయిన వారు, ప్రస్తుతం ఉన్న కార్డులను నవీకరించుకోవాలని ఇప్పటికే యూఐడీఎఐ సూచించింది. ఆధార్ కార్డు నవీకరణకు మొదట జూన్ 14 వరకు గడువు విధించారు. అయితే ప్రజల నుంచి నామమాత్రంగా స్పందన రావడంతో గడువు మరో మూడు నెలల పాటు పొడిగించారు. 2010-18 మధ్య ఆధార్ కార్డులు పొందినవారు సెప్టెంబర్ 14 తేదీ వరకు ఉచితంగా నవీకరించుకోవచ్చని ప్రభుత్వం సూచించింది.

2లో...



## నేడు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

2లో...

అంగన్‌వాడీ, పాఠశాలలు, కళాశాలల్లో కేంద్రాల ఏర్పాటు

చిట్యాల రూరల్, జూలై 19 ప్రభాతవార్త

పిల్లల్లో అనారోగ్యానికి కారణమయ్యే నులి పురుగుల నివారణకు

## నల్లగొండ జిల్లాలో.. నో వేకెన్సీ!

-12 స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులు రిజర్వ్...!

-ఇతర పార్టీల నుండి చేరాలనుకునే వారికి కోమటిరెడ్డి వ్యాఖ్యలు బ్రేకులు

-వేముల వీరేశంతో ఉన్న విభేధాల కారణంగానే కోమటిరెడ్డి వ్యాఖ్యలా ..?

-భువనగిరి ఎంపీ కాంగ్రెస్ స్టార్ క్యాంపెనర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

భువనగిరి, ప్రభాతవార్త : ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడానికి అభ్యర్థులు రిజర్వ్ అయ్యి ఉన్నారని, కొత్తవారు అవసరం లేదని భువనగిరి ఎంపీ కాంగ్రెస్ పార్టీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్న నేపథ్యంలో కర్ణాటక ఎన్నికల ఫలితాల జోషితో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతూ రోడ్డు ఆ్యప్‌పై చర్చించడానికి ఎంపీ వెంకట్‌రెడ్డి నివాసంలో రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ ఠాక్రే టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఇతర ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు.

2 లో..



## జిల్లా నూతన అడిషనల్ కలెక్టర్‌గా భాస్కర్‌రావు బాధ్యతలు స్వీకరణ



భువనగిరి ప్రభాతవార్త: జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్‌గా ఏ.భాస్కర్‌రావు బుధవారం ఉదయం పదవీ బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని, బదిలీ అయిన జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస ొడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఏ.భాస్కర్‌రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఉపేందర్‌రెడ్డి, అధికారులు నూతనంగా విధులలో చేరిన జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

2లో...

# కర్షకుల్లో హర్షం..

(మొదటి పేజీ తరువాయి..)

వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ వానాకాలం వరి పంటపై ఆశలు వదులుకున్న రైతుల్లో తిరిగి ఆశలు చిగురిస్తున్నాయి. వరుణ దేవుడు కరుణించాలని జలాభిషేకాలు కూడా చేశారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు. రైతుబంధు పథకం రైతుల ఖాతాల్లో జమ అయింది. విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకున్నారు. వారం రోజుల్లో నాట్లు వేయడం ప్రారంభించి నిర్దేశించిన ఎకరాలు సాగు చేయనున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నీటి మట్టం సుమారు 517 అడుగులకు చేరినట్లు సమాచారం. పై నుండి వచ్చే వరద సాగర్ ప్రాజెక్టులోకి చేరడంతో నీటి మట్టం పెరుగుతుంది. దీంతో ఎడమ కాలువ కింద కూడా వరి నాట్లు వేసే కార్యక్రమానికి రైతులు సమాయత్తం అవుతున్నారు. ఇంతకు ముందు వ్యవసాయ బోర్లు, బావుల కింద నాట్లు వేశారు. బోర్లు, బావులు లేని రైతులు వర్షాలకై ఎదురు చూస్తున్నారు. ఎడమ కాలువ నీరు విడుదల చేస్తే పూర్తి స్థాయిలో నాట్లు వేసి వానాకాలం పంట ఆశించిన స్థాయిలో దిగుబడి పొందేలా రైతులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. గత ఏడాది వానాకాలం, యాసంగి సీజన్‌లలో అదునులో వరి నాట్లు వేశారు. అకాల వర్షాలు, ఈదురుగాలులకు వరి పంట దెబ్బతిని రైతులు నష్టపోయారు. ఈ ఏడాది కూడా అదునులో సాగు చేసేందుకు ప్రయత్నించినిపప్పటికీ వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు దిగాలు చెందారు. వేరుశెనగ, కంది, పత్తి తదితర మెట్ట పంటలను రైతులు సాగు చేశారు. ఈ ఏడాది జిల్లాలో 4.50 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు లక్ష్యంగా వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేసిన సంగతి తెలిసిందే. అనుకున్న ఎకరాల్లో నాట్లు వేయలేకోయారు. వర్షాలు కురుస్తుండడంతో మెట్ట పంటల రైతులకు ఉపశమనం కలిగింది. వరి సాగు చేసే రైతుల్లో కూడా ఆనందం వెల్లివిరుస్తుంది. ఇదిలా ఉండగా జిల్లాలో వర్షపాతం కూడా ఆశించిన స్థాయిలో నమోదైంది. ఈ నెల 18న ఉదయం 8:30 గంటల నుండి 19వ తేదీ ఉదయం 5 గంటల వరకు వర్షపాతాన్ని పరిశీలిస్తే జిల్లాలోని తిరుమలగిరి మండలంలో 25 మి.మీ. నాగారంలో 23.8 మి.మీ వర్షపాతం నమోదైంది. మోతె మండలంలో 22.5 మి.మీ, ఆత్మకూరు(ఎస్)లో 22.5 మి.మీ, చిలుకూరు 21 మి.మీ, నూతనకల్ మండలంలో 20.8 మి.మీ, కోదాడ మండలంలో 20.5 మి.మీ, జాజిరెడ్డిగూడెంలో 20.3 మి.మీ, చింతలపాలెం మండలంలో 20.3 మి.మీ, పెన్‌పహాడ్ మండలంలో 20 మి.మీ, గరిడేపల్లి మండలంలో 19.5 మి.మీ, అనంతగిరిలో 18.8 మి.మీ, మేళ్లచెరువు మండలంలో 18.5 మి.మీ, చివ్వెంల మండలంలో 18.3 మి.మీ, నడిగూడెం మండలంలో 17.8 మి.మీ, సూర్యాపేట మండలంలో 17.8 మి.మీ, మద్దిరాలలో 17.3 మి.మీ, తుంగతుర్తి 17 మి.మీ, మఠంపల్లిలో 16.5, హుజూర్‌నగర్‌లో 16 మి.మీ, నేరేడుచర్ల 15.5 మి.మీ, పాలకవీడు 12.8 మి.మీ, మునగాల 12.3 మి.మీ వర్షపాతం నమోదైంది.

మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొనడంతో వర్షపాతం మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా రైతులకు విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రీ ఫేజ్ విద్యుత్ ఇస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పెద్దగా విద్యుత్ సమస్య కూడా లేకుండా పోతుంది. వర్షాలకు రహదారులన్నీ చిత్తడిమయంగా మారాయి. గ్రామాల్లో అంతర్గత రహదారులు బురదతో నిండిపోయాయి. గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉంది. గ్రామపంచాయితీ పారిశుధ్య కార్మికులు సమ్మెలో ఉండడంతో నిల్వ ఉన్న నీటిని తొలగించే నాథుడే కరువయ్యారు. మురుగు కాలువల్లో వర్షపు నీరు ప్రవహిస్తుంది. చెత్త చెదారం పేరుకుపోయి వర్షపు నీరు మురుగు కాలువల నుండి రహదారులపై ప్రవహిస్తుంది. దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. వర్షాలు కురుస్తుండడంతో వాతావరణం చల్లబడి జనం ఊపిరి పీల్చుకున్నారు. తీవ్ర ఎండలు, ఉక్కపోతతో అల్లాడిన జనానికి వర్షాలు ఉపశమనం కలిగించాయి.

# నల్లగొండ జిల్లాలో నో వేకెన్సీస్

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా పై విధంగా కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు జిల్లా రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, కోదాడకు చెందిన శశిధర్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన మాజీ గిడ్డంగుల చైర్మన్ మందుల సామేల్, మరికొంత మంది ఇతర ఆపర్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధమవుతున్న నేపథ్యంలో కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలు వారిని ఒక అడుగు వెనుకు వేసే విధంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా గ్రూపు తగాదాలు విడనాడి అందరిని కలుపుకుని పనిచేస్తూ ఇతర పార్టీల నుండి ఎవరు వచ్చిన స్వాగతం పలికాలని అదిష్టానం ప్రకటిస్తున్న నేపథ్యంలో ఎంపీ కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలు పార్టీకి ఉపయోగకరంగా లేవని పెదవి విరుస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కోమటిరెడ్డికు ఉన్న రాజకీయ వైరం కారణంగా ముఖ్య అనుచరుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ గతంలో నల్లగొండలో హత్యకు గురయ్యాడని పలు ఆరోపణలు ఉన్నాయి. శ్రీనివాస్ హత్యతో వేముల వీరేశం అస్తముందని కోమటిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఒకరి మీద ఒకరు తీవ్ర అస్తముందని కోమటిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడం ఒకరి మీద ఒకరు తీవ్రమైన ఆరోపణలు, రాజకీయ పోటీ సమావేశాలు నిర్వహించి ఒకరిని ఒకరు అంతు చూసుకుంటాం అంటూ సవాళ్ళు విసురుకున్నారు. వీరిద్దని మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమని తీవ్రస్థాయిలో రాజకీయ విబేధాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో రాజకీయాలు తారుమారై నల్లగొండలో కోమటిరెడ్డి ఎమ్మెల్యేగా ఓటమి పాలు చెందగా తిరిగి భువనగిరి ఎంపీగా విజయం సాధించి కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమైన నాయకుడిగా చెలామణి అవుతున్నారు. వేముల వీరేశం నకరికల్లు నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్ధిగా పోటీ చేసి అభ్యర్ధి కోమటిరెడ్డి అనుచరుడు చిరుమరతి లింగయ్య చేతులలో ఓటమి చెందారు. అనంతరం ఎమ్మెల్యే లింగయ్య అధికార పార్టీలో చేరడంతో వీరేశంతో పాటు తన పార్టీలో రోజుకింత బలహీనమయ్యారు. నియోజకవర్గంలో జరిగే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా దూరంగా ఉన్నారు. ఇటీవల కేసిఆర్ సిట్టింగ్‌లకే పార్టీ టికెట్లు ఇస్తానని చేసిన ప్రకటనలతో అధికార పార్టీ టిక్కెట్ వస్తుందని పక్కా ప్లాన్‌తో ఖమ్మం జిల్లాకు చెందిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ద్వారా కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకుని పావులు కదుపారు. శ్రీనివాసరెడ్డి చేరిన రోజే ఖమ్మం సభలో రాహూల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడానికి ప్లాన్ చేశారు. కానీ అనేక కారణలో వల్ల వారు చేరకుండా వాయిదా వేశారు త్వరలో జరిగే ప్రియాంక గాంధీ సభలో కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆ పార్టీ స్టార్ క్యాంపెనర్ భువనగిరి ఎంపీ కొత్త వాళ్ళకు టికెట్లు లేవు, సెగ్మెంట్లన్ని కాంగ్రెస్ అభ్యర్ధులతో రిజర్వ్ అయ్యాయి అంటూ ప్రకటన వేముల వీరేశాన్ని అతని టీంను దృష్టిలో పెట్టుకుని వ్యాఖ్యానించినట్లుగా కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కోమటిరెడ్డికి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఆయనకు తెలవకుండా పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిలు ఎటువంటి నిర్ణయాలు తీసుకోవడం లేదు. ముఖ్యంగా నల్లగొండ జిల్లాలో ఇతర పార్టీల నుండి ఎవరు చేరినా కోమటిరెడ్డికి తెలవకుండా పార్టీలో చేరే అవకాశాలు లేవనే విధంగా ఎంపీ రింగు తిప్పుతూ జిల్లా కాంగ్రెస్ రాజకీయాలను తన చేతుల్లోకి తీసుకున్నారు.

# నేడు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి..)

వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టింది. 1 నుండి 19 ఏళ్లలోపు వారికి నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నేటి నుండి మంత్రలు అందజేయనున్నారు.

**నులి పురుగుల వ్యాప్తి ఇలా....**

కడుపులో నులి పురుగులు వృద్ధి చెందితే పిల్లలు అనారోగ్యానికి గురవుతారు. ఆహారం, మురుగు చేతుల ద్వారా లార్వా చర్మం లోపలికి చొచ్చుకుపోవడం వల్ల వీటి సంక్రమణకు గురవుతారు. నులి పురుగులు ఉన్న పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి.

**ఆల్బెండజోల్ మాత్రలతో ఉపయోగాలు ఇవి...**

నులి పురుగుల నివారణ మాత్రలతో ఎంతో ఉపయోగం ఉంటుంది. ఇతర జబ్బులకు మందులు వాడే పిల్లలు ఈ మాత్రలు వేసుకోవద్దని వైద్యులు సూచిస్తున్నారు. 1 నుండి 5 ఏళ్లలోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల వద్ద, 6-19 ఏళ్ల వయస్సు వారికి పాఠశాలల్లో ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు పంపిణీ చేస్తారు. రెండేళ్లలోపు చిన్నారులకు సగం మాత్రను నీటిలో కలిపి తాగించాలి. 2-19 19 సంవత్సరాల పిల్లలకు ఒక మా త్రను వేయించాలి. కొందరికి మాత్ర వేసుకున్న తరువాత వాంతులు, విరేచనాలు కడుపు నొప్పి వస్తే వారిలో ఎక్కువ ఎరుగులు ఉన్నట్లుగా చెబుతారు. ఇలాంటి వారు సమీపంలోని ఆరోగ్య కేంద్రాలకు వెళ్తే చికిత్స అందిస్తారు. ఈ మందులు పిల్లల్లో రక్తహీనతను నియంత్రిస్తాయి. పోషకాహారం ఉపయోగాన్ని మెరుగుపరుస్తాయి. నులి పురుగుల వ్యాప్తిని అరికడుతుంది. పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలి. కాళ్లకు చెప్పులు ధరించాలి. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకూడదు. భోజనానికి ముందు మలవిసర్జన అనంతరం చేతులను శుభ్రంగా కడుక్కోవాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు.

# ఆధార్ నవీకరణకు గడువు పొడగింపు

(మొదటి పేజీ తరువాయి..)

**రెండు విధాలుగా నవీకరించుకోవచ్చు...**

ఆధార్‌కార్డును మై-ఆధార్ పోర్టల్, ఎం-ఆధార్ యాప్‌తో ఉచితంగా నవీకరించుకోవచ్చు. ప్రభుత్వ కార్యాలయాల్లో కొనసాగుతున్న శాశ్వత ఆధార్ కేంద్రాల్లోనూ మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఆధార్ ప్రక్రియ ప్రారంభమైనప్పుడు గతంలో పౌరులు చెప్పిన వ్యక్తిగత వివరాలను మాత్రమే హడావుడిగా నమోదు చేశారు. చాలామంది తప్పుడు సమాచారం ఇచ్చినట్లు గుర్తించారు. ప్రస్తుతం..గతంలో ప్రజలు వెల్లడించిన వివరాల ప్రకారం ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేసి నవీకరించుకోవచ్చు. నవీకరణకు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పత్రాన్ని కచ్చితంగా వెంట తీసుకెళ్లి సమర్పించాల్సి ఉంటుంది. అక్షరాస్యులైతే పదోతరగతి మార్కుల మెమో తీసుకెళ్తే సరిపోతుంది. ఓటరు గుర్తింపు కార్డు, రేషన్‌కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, వివాహ పత్రం, తహశీల్దార్ జారీ చేసిన ధ్రువపత్రాలను తీసుకెళ్లి ఆధార్‌కార్డు నవీకరణ పూర్తి చేసుకోవచ్చు.

**ఆసక్తి చూపని జనం...**

ప్రస్తుతం పదేళ్ల దాటిన వారందరూ ఆధార్‌కార్డు సమాచారాన్ని నవీకరించుకోవాల్సి ఉంది. దీంతోపాటు పేరులో అక్షరాలను సరిచేసుకోవడానికి ఫోటో, చిరునామా మార్పు, సెల్ నెంబర్లలో మార్పులు చేసుకోవచ్చు. జిల్లాలోని చాలా గ్రామాల్లో ప్రస్తుతం ఆధార్ నమోదు కేంద్రాలు అందుబాటులో లేవు. నవీకరణ తప్పనిసరిగా మండల కేంద్రాలకు వెళ్లాల్సి ఉండటంతో చాలా మంది ఆసక్తి చూపడం లేదు. గతంలో కొత్తగా ఆధార్ కార్డుల జారీ సమయంలో గ్రామాల వారీగా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. కానీ నవీకరణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**గ్రామాల్లో ఏర్పాటు చేయాలి...**

ఆధార్ కార్డుల్లో మార్పుల కోసం మండల కేంద్రానికి పనులు మానుకొని వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటోంది. పల్లెల్లోనూ ఏర్పాటు చేస్తే చాలామందికి ప్రయోజనకరంగా ఉంటుంది. సెల్‌ఫోన్ నంబరును మార్చుకునేందుకు నల్లగొండకు వచ్చానని అనే నర్కిర్ చెందిన సత్యనారాయణ అన్నారు. ఇప్పుడు అన్నింటికీ అనుసంధానం చేయడంతో సంత నంబరును ఆధార్‌కార్డులో పొందుపరుచుకున్నానన్నారు.


# ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు దరఖాస్తులు

(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమం ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ టిఎస్ ఐసి వారు జిల్లాలో అన్ని రంగాలలోని ప్రజల నుండి వాట్సప్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని, గ్రామాలలో, పట్టణాలలో ఉండే అన్ని రంగాలు, వర్గాల నుండి ఆవిష్కరణలు ఆహ్వానించబడుతున్నట్లు, అంటే గ్రామీణ ఆవిష్కరణలు, విద్యార్థుల ఆవిష్కరణలు, ప్రారంభ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలలో ఆవిష్కరణలు మొదలైనవి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణ వివరాలు తెలుపాలని అన్నారు. ఆవిష్కర్త పేరు, వయస్సు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, జిల్లా, ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణ గురించి 6 వాక్యాలు, ఆవిష్కరణకు సంబంధించిన 4 చిత్రాలు, ఆవిష్కరణకు సంబంధించిన 2 నిమిషాల వీడియోను 9100678543 నెంబర్‌కు వాట్సప్ ద్వారా వచ్చే ఆగస్టు 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపిక అయిన ఆవిష్కరణలను జిల్లాలో ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వాటిని ప్రదర్శించే అవకాశం ఉంటుందని, ఆవిష్కర్తలకు సర్టిఫికేట్ల ప్రదానంతో పాటు టిఎస్ఐసీ టీం ద్వారా ఉత్తమ ఆవిష్కరణలకు సాంకేతిక సహాకారం కూడా అందించబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా మేనేజర్ నెంబర్ 7995016042ను సంప్రదించాలని ఆమె ప్రకటనలో తెలిపారు.

# యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి సేవలో జిల్లా నూతన అదనపు కలెక్టర్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై గల స్వయంభు దైవమైన శ్రీయాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారిని బుధవారం జిల్లాకు నూతనంగా విధుల్లో చేరబోతున్న అదనపు కలెక్టర్ ఎం.భాస్కరరావు దర్శించుకున్నారు. ఈయనకు దేవాలయ అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దర్శనాంతరం శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# రైతాంగానికి సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

మునగాల, జూలై 19 ప్రభాతవార్త



వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతాంగానికి సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని నర్సింహులగూడెంలో మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సీజన్‌లో రైతు ప్రతినిధులతో జిల్లా, డివిజన్ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల్లో పండించే పంటల వారీగా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాల్సిన అవ సరం ఉందన్నారు. ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఏక కాలంలో రుణమాఫీ చేయడం కోసం విడుదల చేయాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. లక్ష రూపాయల వరకు రుణమాఫీని వెంటనే అమలు చేయాలన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేతుల్లో వ్యవ సాయ రంగం బందీ అయిందన్నారు. మోదీ కార్పొరేట్ కబంధ హస్తాల నుండి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత రైతాంగంపై ఉంద న్నారు. గ్రామపంచాయితీ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం 14 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వ ం స్పందించకపోవడం దుర్మా ర్గమన్నారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, నాయకులు కోట గోపి, పల్లె వెంకటరెడ్డి, రాపోలు సూర్య నారాయణ, మారం వెంకట్‌రెడ్డి, నందిపాటి శ్రీరాములు, ఉదయమ్మ, బచ్చల కూరి స్వరాజ్యం, మంగమ్మ, జూలకంటి విమలమ్మ పాల్గొన్నారు.

# సైదమ్మ సేవలు చిరస్మరణీయం

మునగాల, జూలై 19 ప్రభాతవార్త



గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారంలో సైదమ్మ సేవలు చిరస్మరణీయమని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మిలు పేర్కొన్నారు. మండల పరిధిలోని నర్సింహులగూడెం సిపిఎం గ్రామశాఖ మాజీ కార్యదర్శి సోమపంగు గురవయ్య సతీమణి సైదమ్మ ఇటీవల మృతి చెందడంతో బుధవారం వారి నివాసంలో నిర్వహించిన దశదిన కర్మలో వారు పాల్గొని మాట్లాడారు. సైదమ్మ కుటుంబం సిపిఎం ఆధ్వ ర్యంలో గ్రామంలో జరిగిన అనేక పోరాటాలు, ఉద్యమాల్లో పాల్గొం దన్నారు. గ్రామంలో పార్టీ ఎదుగుదల, నిర్మాణం కోసం కృషి చేశారని తెలి పారు. సైదమ్మ మరణం గ్రామంలో పార్టీకి తీరనిలోటన్నారు. వారి ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, రాపోలు సూర్యనారాయణ, షేక్ సైదా, వీరబోయిన వెంకన్న, తుమ్మల సతీష్, మారం వెంకటరెడ్డి, నంది పాటి శ్రీరాములు, మారం ఉదయమ్మ, రాచకొండ భగత్‌సింగ్, వెంకటేశ్వర్లు, రమేష్, నాగరాజు, గణేష్, ధనలక్ష్మి, నాగమ్మ, ఈదమ్మ పాల్గొన్నారు.

# ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలి

నడిగూడెం, జూలై 19 ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె 14వ రోజుకు చేరింది. మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్య నారా యణ, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న తదితరులు బుధ వారం సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ నెల 21న నిర్వహించే ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని వారు కోరారు. ప్రభుత్వం కార్మికుల సర్వీస్‌ను క్రమబద్దీకరించడంలో, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయడానికి నిర్లక్ష్యం చేస్తుందన్నారు. పిఆర్‌సి ప్రకారం వేతనాలు పెంచా లని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ నెల 21న జరపతలపెట్టిన ఛలో కలెక్టరేట్‌కు పెద్ద ఎత్తున కార్మికులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు చిమట నాగరాజు, వెంకన్న, నాగభూషణం, గురవయ్య, సుభాని, కమలా కర్, భిక్షం, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని వినతి

నడిగూడెం, జూలై 19 ప్రభాతవార్త



సేంద్రీయ, సహజ వ్యవసాయం చేస్తున్న రైతులకు ఆర్గానిక్ ధృవీకరణ పత్రం ఎలా పొందాలి అనే అంశంపై హైదారాబాద్‌లో ప్రత్యేక శిక్షణ నిర్వ హించాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త మొగులూరి గోపయ్య బుధ వారం సేంద్రీయ, సహజ వ్యవసాయం జాతీయ కేంద్ర డైరెక్టర్‌కు పోస్టు ద్వారా పంపిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆర్గానిక్ ధృవీకరణ పత్రంపై అవగాహన సదస్సు హైదారాబాద్‌లో నిర్వహించాలని ఆ లేఖలో పేర్కొన్నారు. ఆర్గానిక్ ధృవీకరణ పత్రం రైతులకు ఏ విధంగా ఇస్తారు? విధి విధానాలు తదితర అంశాలపై తెలుగు రాష్ట్రాలకు చెందిన రైతులకు హైదారాబాద్‌లోనే ప్రత్యేక శిక్షణ ఇస్తే బాగుంటుందన్నారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని ఘజియా బాద్, మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతాలకు రైతులు రాలేరని, హైదా బాద్‌లో రెండు తెలుగు రా ష్ట్రాలకు చెందిన రైతులకు శిక్షణ ఇస్తే బాగుంటుందని తెలిపారు.

# కరెంటు కష్టాలకు కాంగ్రెస్సే కారణం

## ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి,19జూలై,(ప్రభాతవార్త):

గతంలో కరెంటు కష్టాలకు కారణమే కాంగ్రెస్, వారి అసమర్థ పాలన వల్లే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారని బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ ఎమ్మెల్యేరమావత్ రవీంద్రకుమార్ అన్నారు.రైతులకు ఉచిత కరెంటుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ బుధవారం కెటిఆర్ పిలుపుమేరకు మండలంలోని పడమటిపల్లి గ్రామ రైతు వేదిక భవనంలో రైతులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని,మళ్లీ కాంగ్రెస్ వస్తే మాత్రం కష్టకాలం రాక తప్పదని అన్నారు ముఖ్యమంత్రి కెసిఆర్ రైతును రాజును చేస్తే ,కాంగ్రెస్ మాత్రం రైతులను కష్టాలలోకి నెడుతుందన్నారు. ప్రజలు కంగ్రెస్‌ను భరించలేక పార్టీకి చరమగీతం పాడినా బుద్దిరాలేదని అన్నారు. రేవంత్‌రెడ్డి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వ్యవసాయానికి 3గంటల కరెంటు చాలు, ఒక గంట కరెంటుతోఒక ఎకరం పారించవచ్చట, వ్యవసాయం గురించి తెలిసినోడు మాట్లాడే మాటలేనా కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలతో రైతులు నవ్వుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్,మండల అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పల్లా భూపతిరెడ్డి, ఎంపిటిసి వల్లె పర్వతాలు, కొమ్ము రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియపరచాలి

నడిగూడెం, జూలై 19 ప్రభాతవార్త



పార్టీ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన నడిగూడెం 5వ వార్డులో బిఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరిచారు. ప్రభుత్వ పథకాలతో ఎంత మంది లబ్ది పొందారో వివరాలను సేకరించారు. అర్హులకు పథకాలు అందించడంలో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి భోనగిరి ఉపేందర్, మాజీ కోఆప్షన్ ఎస్‌కె. జలీల్ అహ్మద్, నాయకులు సైదారావు, శివకృష్ణ, మహేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల విశ్వరూపం మహాసభను విజయవంతం చేయండి

చింతపల్లి,19జూలై,(ప్రభాతవార్త):



మాదిగల విశ్వరూపం మహాసభకు తండోపతండాలుగా తరలివచ్చి విజయవంతం చేయాలని చింతపల్లి మండల ఇన్‌చార్జిసందే ఏసు మాదిగ అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని పోల్లపల్లి రామ్‌నగర్‌లో నిర్వహించిన ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘం గ్రామ స్థాయి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్టు పార్టీ నల్లగొండ ఇన్చార్జ్‌కందుకూరి సోమన్న మాదిగ,ఎమ్మార్పిఎస్ జిల్లా కో ఇన్చార్జ్‌బోడ సునీల్ మాదిగలు హాజరై మాట్లాడుతూ ఆగస్టు 2వ వారంలో హైదారాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు ప్రతి ఇంటికి ఇద్దరు,పల్లెకు రెండు పెద్ద వాహనాలు చొప్పున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ పోతెం సహదేవుడుమాదిగ పాల్గొని గ్రామ కమిటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోలే రాజుమాదిగ, ఉపాధ్యక్షులు పోలేపల్లి మధు,ప్రధాన కార్యదర్శిఆరకంటి వెంకటయ్య, సహాయ కార్యదర్శి పోలే ప్రవీణ్,కోశాధికారిగా కొరిటి శివ, ప్రధాన కార్యదర్శి పోలేపల్లి శివ, సీనియర్ నాయకులు కోరి శంకర్, మత్తయ్య,చిన్న యాదయ్య, జంగయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



.... డాక్టర్ శ్రీదేవి

చింతపల్లి,19జూలై,(ప్రభాతవార్త):

జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1-19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరికీ గురువారం అల్బెండజోల్ టాబ్లెట్ అంగన్వాడి సెంటర్లలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మధ్యాహ్న భోజనం చేసిన తరువాత టాబ్లెట్‌లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్‌మెంట్‌తో పాటు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం అమలులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్నిరకాల చర్యలు, జాగ్రత్తలు వహించాలని తెలిపారు.

# మన ఊరు - మన బడితో ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ

*మునగాల, జూలై 19 ప్రభాతవార్త*

మన ఊరు – మన బడితో ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ పట్టిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలోని ప్రాధమిక పాఠశాలలో మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా కల్పించిన మౌళిక వసతులు, పాఠశాల ఆధునికీ కరణ చేసిన అనంతరం ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే అభివృద్ధి నిధులు రూ. 5 లక్షలతో నిర్మించిన కబరస్థాన్ ప్రహారీ గోడను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ఎన్నో రంగాలలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందిందని దానిలో భాగంగానే విద్యారంగం మరింత అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. మన ఊరు – మన బడి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ప్రగతి బాటలో ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ పాఠశాలలను ఆధునికీకరిస్తూ ప్రైవేట్, కార్పోరేట్ విద్యారంగాన్ని తలదన్నేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నాణ్యమైన విద్యా విధానం, ఇంగ్లీష్ మీడియంలో భోదన, సన్న బియ్యంతో మద్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో



విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు గణనీయంగా పెరిగాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొప్పుల వీరమ్మ, ఎంఈవో సలీం షరీఫ్, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, నల్లపాటి శ్రీనివాసరావు, ఎలక నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గోదాటి వెంకన్న, ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు ఉప్పుల ఇంద్రారెడ్డి, వేనేపల్లి రమేష్‌బాబు, బంగారు సత్యం, వీరయ్య, నాగరాజు, పాషా, దస్తగిరి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మన ఊరు - మన బడితో సౌకర్యాల కల్పన

*నడిగూడెం, జూలై 19 ప్రభాతవార్త*



మన ఊరు – మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించినట్లు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఈ పథకం ఎంతగానో తోడ్పడుతుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని రత్నవరం పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ. 37 లక్షలు కేటాయించారు. బృందావనపురం గ్రామంలో రూ. 15 లక్షలతో పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, మౌళిక సదుపాయాలు కల్పించగా బుధవారం ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమయ్యాయని, తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి మన ఊరు – మన బడిని ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. ప్రభుత్వం విద్యారంగ పరిరక్షణకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతి వర్గాల పిల్లలకు ఉచితంగా కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సింగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, ఎంఈవో సలీం షరీఫ్, సర్పంచ్‌లు పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, బెల్లంకొండ హనుమయ్య, ఎంపిటిసి గోలి సునీత, బిఆర్ఎస్ నాయకులు అనంతుల ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, వీరబాబు, కృష్ణమూర్తి, గోవింద్, ఎస్ఎంసి చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల అభివృద్దికి ప్రభుత్వం కృషి

*కోదాడ రూరల్, జూలై 19 ప్రభాతవార్త*

సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాపుగల్లు ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న గోదాం నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత సహకార సంఘాలను చైతన్యపరచి అనేక రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్ప కాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు, పురుగు మందులు అందజేయడమే కాకుండా రైతులు తమ పంటలను నిల్వ చేసుకునేందుకు సహకార సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కృషితో నేడు సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తున్నాయన్నారు. సహకార సంఘాలను వాణిజ్యపరంగా కూడా అభివృద్ధి చేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రైతులు సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంపిపి కవితరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కాసాని శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు నంబూరి సూర్యం, ఎడిఎ వాసు, మాజీ సర్పంచ్ సతీష్, మల్లెల పుల్లయ్య, ఉన్నం హనుమంతరావు, గ్రామశాఖ అధ్యక్షుడు పాపారావు, కొండ సైదులు, పాపారావు, రాజు, జిల్లా బోసు, వెంకటేశ్వర్లు, అధికారులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.


## ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు, నోట్ పుస్తకాల పంపిణీ

*అనంతగిరి, జూలై 19 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాధమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రవాస భారతీయుడు కొల్లు శ్రీనివాసరావు సహకారంతో ఆశాజ్యోతి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, ఎంఈవో సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయులు చలసాని శేఖర్, భావాసింగ్, సాంబశివరావు, కవిత కళాశాల ప్రిన్సిపాల్ గద్దె రఘు, వార్డు సభ్యురాలు కొల్లు స్వప్న సుబ్బారావు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ కొల్లు సుబ్బారావు, దేవులపల్లి నాగరాజు, ఉపాధ్యాయులు శ్రీరాం వెంకట్, గోవింద రెడ్డి, గంటం రాంబాబు, జయమ్మ, కరుణ తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ వార్త



## మానవ మనుగడకు యోగాసనాలు ఎంతో ఉపయోగకరం

*కోదాడ టౌన్, జూలై 19 ప్రభాతవార్త*



మానవ మనుగడకు ప్రతి రోజు యోగాసనాలు ఎంతో అవసరమని ప్రముఖ వైద్యులు ప్రమీల శ్రీపతిరెడ్డి అన్నారు. బుధవారం తిరుమల హాస్పిటల్‌లో స్ఫూర్తి కుటుంబం తెలంగాణ ట్రస్టు ఆధ్వర్యంలో ఆసన, ప్రాణాయామ, ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు సాధారణ ప్రసవం జరుగుటకు యోగాసనాలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. మానసిక, శారీరక దృఢత్వంతో పాటు ఆరోగ్యవంతమైన శిశువులు భావితరానికి అందించేందుకు కావాల్సిన యోగాసనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రక్తహీనత నివారణకు తోడ్పడే ప్రాణాయామం, హైబీపీ నివారణకు, మానసిక ఒత్తిడిని అరికట్టి మానసిక ప్రశాంతత చేకూర్చుటకు ఈ సాధన తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సందీప్ లక్ష్మి, విజయలక్ష్మి, స్ఫూర్తి కుటుంబం ట్రస్టు సభ్యులు డాక్టర్ పి. విమలాదేవి, డాక్టర్ రామారావు, జిఎం నర్సయ్య, యోగా ఇన్‌స్ట్రక్టర్ వాసుశ్రీ, గర్భిణీలు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక అతిధి అధ్యాపకుల నియామకానికి ధరఖాస్తుల ఆహ్వానం

*కోదాడ రూరల్, జూలై 19 ప్రభాతవార్త*

స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక అతిధి అధ్యాపకుల నియామకాలకు అర్హులైన ఆసక్తి గల అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నాగు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరంలో కళాశాలలో ఆంగ్లం, తెలుగు, హిస్టరీ, జువాలజి సబ్జెక్టుల్లో ఒక్కొక్కటి, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ సబ్జెక్టులో రెండు చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 25వ తేదీ వరకు అర్హత, ఆసక్తి గల వారు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు పీజీలో 55 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. ఎసీ్స, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉండాలన్నారు. పిహెచ్‌డి, నెట్, సెట్ వంటి అర్హతలు కలిగిన వారికి ప్రధమ ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు.

## ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయాలి

*నడిగూడెం, జూలై 19 ప్రభాతవార్త*

మండలంలోని చాకిరాల గ్రామంలో ఉపాధి కూలీలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోరారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటాలన్నారు. ఆయా గ్రామాలకు కేటాయించిన లక్ష్యం పూర్తిగావించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్, ఇనిస్టిట్యూషనల్ ప్లాంటేషన్, దేవాలయాల్లో సిట్టింగ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



# పీఆర్‌సీ ప్రకటించి, సీపీఎస్ విధానం రద్దు చేయాలి: యూఎస్‌పీసీ

**హాలియా, ప్రభాతవార్త. జూలై 19:**
పీఆర్‌సీ ప్రకటించి, సీపీఎస్ విధానం రద్దు చేయాలని, టీచర్ల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని యూఎస్‌పీసీ జిల్లా ప్రధాన పెరుమాళ్ల వెంకటేశం డిమాండ్ చేశారు. బుధవారం హాలియాలో హాలియా డివిజన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండో పీఆర్‌సీని ప్రకటించాలని, జులై 1 నుండి మధ్యంత భృతి విడుదల చేయాలని, సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ, ఉపా ధ్యాయ సమస్యల పరిష్కారాన్ని జాప్యం చేస్తుందని, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలని దానివల్ల ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం పడదన్నారు. కార్య క్రమంలో యూఎస్‌పీసీ నాయకులు వడిత్య రాజు, కొడుమూరి వెంకట్ రాంరెడ్డి, బాణాల వెంకటేశ్వర్‌రావు, చెన్ను వెంకట్‌రెడ్డి, సలిగంటి ప్రతాప్, ఈగల లింగయ్య, మన్నెం వెంకటేశ్వర్లు, ఎరనాగుల సైదులు, చింతపల్లి రవి, కట్టెబోయిన సైదులు, కృష్ణ, నాగేశ్వర్, మద్దెల ప్రసాద్, వీరాసింగ్, ప్రశాంత్‌కుమార్, మోతీలాల్, కృష్ణ, రామకృష్ణారెడ్డి, జానీమియా, మహేష్, అక్కయ్యబాబు, అనుముల, పెద్దవూర, తిరుమలగిరి(సాగర్) ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పిఆర్‌టియు టిఎస్ వార్షిక సభ్యత్వ నమోదు

**కొండమల్లేపల్లి, జులై 19 ప్రభాతవార్త**



పిఆర్‌టియు టిఎస్ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో వార్షిక సభ్యత్వ నమోదు కార్యక్రమం 2023-24 సంవత్సరంనకు జడ్‌పిహెచ్‌ఎస్ కొండ మల్లేపల్లి పాఠశాలలో మాజీ ఎంఎల్‌సి పూలరవీందర్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు టిఎస్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డివిఎస్ ఫణికుమార్; ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి, గౌరవ అధ్యక్షులు ఒరుగంటి శ్రీను, మండల అధ్య క్షులు వాసికర్ల రమేష్, ప్రధాన కార్యదర్శి జి.జగదీష్, రాష్ట్ర బాధ్యులు దామోదర్; ఎ.మాధవరెడ్డి, సిహెచ్ ఈదయ్య, సిహెచ్ శ్రీనివాస్, ఎస్, చీన్యా నాయక్; ఎ.నాగరాజు, ఎం.వెంకటరెడ్డి, కె.లోక్యానాయక్, మండల బాధ్యులు బి.జగదీశ్వర్, ఎ.అంజయ్య, దేవరకొండ, కొండమల్లేపల్లి ఎంఈఓ ఎ.మాతృనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

**కొండమల్లేపల్లి, జులై 19 ప్రభాతవార్త**



టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు దేవరకొండ మాజీ ఎంఎల్‌ఎ బాలునాయక్, ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు బుధవారం స్థానిక కొండమల్లేపల్లి మండల కేంద్రంలో చౌరస్తా వద్ద 14వ రోజు గ్రామ పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మెకు కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వారికి మద్దతు తెలిపారు. దాంతోపాటు సుమారు 150మంది కార్మికులకు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి రాష్ట్ర నాయకులు సిరాజ్‌ఖాన్ పాల్గొని కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బిఎల్‌ఓ, సూపర్‌వైజర్లకు ఓటరు సవరణపై సమావేశం

**పెద్దవూర, జూలై 19 ప్రభాతవార్త:**




జడ్పీహెచ్‌ఎస్ పెద్దవూర పాఠశాలలో బిఎల్‌ఓలకు, సూపర్‌వైజర్లకు ఎన్నికల కమీషన్ ఆదేశానుసారం ఓటర్ల లిస్టు తయారు చేయడం, ఓటరు సవరణలు, బదిలీచేయడం, కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన వారిని తొలగించడం, అలాగే ఇంకా అన్ని రకాల తప్పులు సరిచేయడం, బిఎల్‌ఓల విధులు. బాధ్యతలు గుర్తించి నియోజకవర్గస్థాయి మాస్టర్ ట్రైనీ చేత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సైదులుగౌడ్, , డిప్యూటీ తహశీల్దార్ రంగారెడ్డి, ఆర్ఐ దండు శ్రీనివాసరెడ్డి, మాస్టర్ ట్రైనీ ఐరుమాది పాపిరెడ్డి, మేదరి దేవేందర్, టి.శేషయ్య, ఎం. ప్రసాద్, ఏఎస్ఓ సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

**కనగల్, జూలై 19 ప్రభాతవార్త**

మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కరీంపాషా మాటా ్లడుతూ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటు పడ ాలన్నారు. బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, శారీరక, మానసిక వేధింపులు, బాలలతో భిక్షాటన, బాలికల పట్ల వివక్ష, లైంగిక వేధింపులు జరగ కుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాలల పరి రక్షణకు గాను అన్ని గ్రామపంచాయితీల్లో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయా లన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్య, రేవతి, సూపర్‌వైజర్లు మంజుల, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం

**కనగల్, జూలై 19 ప్రభాతవార్త**

ఈ నెల 20 నుండి 27వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారిణి కె. వరూధిని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 1-2 సంవత్సరాల్లోపు చిన్నారులకు సగం మా త్రం పొడిచేసి నీళ్లలో కలిపి అంగన్‌వాడీ కేంద్రంలో తాపించాలన్నారు. 2-3 సంవత్సరాల పిల్లలకు పూర్తి మాత్ర చెంచాలో పొడి చేసి నీళ్లలో కలిపి అంగన్‌వాడీ కేంద్రంలోనే అందించాలన్నారు. 3-19 సంవత ్సరాల్లోపు వారు మాత్ర నమిలి చప్పరించిన తరువాత నీరు తాగాలన్నారు. ఈ మాత్రలను చిన్నారులు ఆహారం తీసుకున్న తరువాతనే వేసుకోవాలని, ఖాళీ కడుపుతో ఉన్న వారికి ఇవ్వకూడదన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో పిల్లలకు సంబం ధిత ఉపాధ్యాయులు మాత్రమే అందజేయాలన్నారు.

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**నిడమనూరు, జూలై 19 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుసు ్తన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పాటు మరింతగా వర్షాలు పెరిగే అవకాశం ఉ ందని వాతావరణశాఖ అధికారులు పేర్కొంటున్న నేప థ్యంలో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలన్నారు. రైతులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ వైర్లు ముట్టుకోవద్దని, పిల్లలు వర్షంలో ఆదేందుకు బయటకు వెళ్తుంటారని, తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. చేపల వేటకు వెళ్లే వారు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాహనదారులు పరిమిత వేగం పాటిస్తూ ప్రయాణించాలని తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించా లన్నారు. ఉరుములు, మెరుపులు వచ్చే క్రమంలో చెట్ల కింద ఉండవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## ఐదు ఇసుక ట్రాక్టర్ల సీజ్

**నిడమనూరు, జూలై 19 ప్రభాతవార్త**

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ శోభన్‌బాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కనగల్ మండలం ఎస్. లింగోటం గ్రామానికి చెందిన కన్నెబోయిన రవి, కన్నెబోయిన రాంబాబు, కన్నెబోయిన కొండలు, కన్నెబోయిన పెద్ద లింగయ్య, వెంకటాపురం గ్రామానికి చెందిన వజ్జ శంకర్‌లు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తుండడంతో విశ్వసనీయ సమాచారంతో పట్టుకుని ట్రాక్టర్ డ్రైవర్లపై కేసు నమోదు చేసి ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

**హాలియా, ప్రభాతవార్త. జూలై 19:**

హాలియా మున్సిపాలిటీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకుల నియామకానికి ధరఖాస్తులను ఈనెల 22వ తేదీ వరకు స్వీకరిసుతన్నట్లు కళాశాల ప్రిన్సి పాల్ వరంగి రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళా శాలలో తెలుగు-1, ఇంగ్లీషు-1, కామర్స్-1, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్-1, పొలిటికల్ సైన్స్-1, బోటనీ-1, జువాలజీ-1, సబ్జెకుట నియామకానికి పీహెచ్‌డీ, నీట్, సెట్ గల వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. సంబంధిత సబ్జెక్టులలో పీజీ నందు 55 శాతం ఉత్తీర్ణత అయి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం ఉత్తీర్ణత ఉండాలని ఇంటర్వ్యూ తేదీ తరువాత తెలియజేయనున్నట్లు మిగితా వివరాలకు 9440208972 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**హాలియా, ప్రభాతవార్త. జూలై 19:**



ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రం సేవలను అందరూ వినియోగించుకోవాలని హాలియా ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ రాంబాబు అన్నారు. బుధవారం హాలియాలో నరేష్ కంప్యూటర్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ ఖాతాదారుల సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ ఈ సేవ కేంద్రంలో నగదు డిపాజిట్ ఉపసంహరణ సేవలతో పాటుఏ కెవైసీ సౌకర్యం, బీమా సేవలు, పాస్‌బుక్ ప్రింటింగ్ కూడా అందుబాటులో ఉంటాయని నూతన ఖాతాలు కూడా తెలరవ బదుతంఉదని ఇలాంటి సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుో కవాలని అన్నారు. కార్యక్రమంలో నల్లగొండ ఎస్‌బీఐ ఎఫ్ఐ మేనేజర్ శ్రీకాంత్, పే పాయింట్ అధికారి కంకు నరేస్, నరేష్ కంప్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నరేష్, సేవా కేంద్రం నిర్వాహకుడు అదిత్య స్టాఫ్ మల్లిఖార్జున్, మహేశ్వరీ, మురళి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్‌టెన్త్, ఇంటర్ స్టడీ సెంటర్ ప్రారంభం

**పెద్దవూర, జూలై 19 ప్రభాతవార్త:**

వెల్మగూడెం పాఠశాలకు టెన్త్, ఇంటర్ దూర విద్యా కేంద్రం మంజూరు అయినదని జడ్పీహెచ్‌ఎస్ వెల్మగూడెం ప్రధానోపాధ్యాయులు శ్రీ జి.హిమవంతరెడ్డి తెలిపారు. ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్స్ జరుగుతున్నవి అని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ టెన్త్ , ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం తేది 10-07-2023 నుండి 10-08-2023 వరకు అప్లై చేసుకోవడానికి అవకాశం కలదు అని తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 8919350463, 9908545764నెంబర్లను సంప్రదించగలరని కోరారు.

# విద్య వైద్యాన్ని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టిన మోదీ

## యువతకు ఉద్యోగాలు లేక రోడ్డున పడేసిన మోదీ సర్కార్

## మోదీ పాలనలో పేద, సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితి




నాగార్జునసాగర్, జూలై 19, (ప్రభాతవార్త): భారతదేశంలో విద్య, వైద్యాన్ని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం కట్ట బెట్టిందని దాంతో అతిపెద్ద సమస్య ఏర్పడిందని సామాన్య ప్రజలపై ప్రజల జీవన విధానం దెబ్బతింటుందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్‌లోని విజయ్ విహార్ సమావేశ మందిరంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘము జాతీయ సమావేశం 2వ రోజు కొనసాగింది అనంతరం ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశాలకు దేశ వ్యాప్తంగా 22 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారని పేద ప్రజలు ఆహార పదార్థాలను కొనితినే పరిస్థితి లేదని, దీని కారణం మోడీ ప్రభుత్వమే అని విమర్శించారు. ఉపాధి హామీ పనులు పని దినాలకు కేంద్ర ప్రభుత్వం 7కోట్ల పని దినాలకు తగ్గించి కష్టజీవులు బడుగుల బలహీన వర్గాల ప్రజలపై ఆర్థికంగా ఇబ్బందులు గురి చేసిందని విమర్శించారు. తెలంగాణ సుమారు కోటి మందికి పైగా ఉన్న ఉపాధి కార్మికులు ఏడు కోట్ల పని దినాలు తగ్గించి ఆర్థికంగా కుటుంబాలను మోడీ చిన్నాబిన్నం చేశామని అన్నారు. నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ కనీసం ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను నడిరోడ్డున పడేలా చేసిందని, విద్యా, వైద్యాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి కట్టబెడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రజలకు అవి దూరమయ్యేలా చేసిందని అన్నారు. నాగార్జున కొండకు సందర్శించిన కేంద్ర కమిటీ సభ్యులు నల్లగొండ జిల్లా పెద్దవూర మండల నాగార్జునసాగర్ నడిబొడ్డున విజయ్ విహార్‌లో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహాసభలు బుధవారంతో ముగిశాయి. చివరి రోజు 22 రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు నాగార్జున సాగర్‌లోని లాంచ్ స్టేషన్‌లో లాంచ్‌పై వెళ్ళి నాగార్జున కొండను సందర్శించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా అధ్యక్షులు విజయ్ రాఘవన్, ఆల్ ఇండియా సహాయ కార్యదర్శి శివదాసన్, ఆల్ ఇండియా సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్, కేంద్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు, సిఐటీయు రాష్ట్ర నాయకులు కేవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొప్ప పద్మ, జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకట్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి, కంబాలపల్లి ఆనందు, కత్తుల లింగస్వామి, అవుత సైదయ్య, కుంకుమారి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పదోన్నతిపై వెళ్తున్న మున్సిపల్ కమీషనర్ రవీందర్‌రెడ్డికి శాలువాతో సన్మానం

నాగార్జునసాగర్,జూలై 19, (ప్రభాతవార్త):



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ కమీషనర్ రవీందర్‌రెడ్డి పదోన్నతిపై వెళుతున్న సందర్భంగా ఆయనకు నందికొండ మున్సిపల్ చైర్మన్ కర్ణ అనూషశరత్‌రెడ్డి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బిన్ని కౌన్సిలర్లు మరియు మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యదర్శుల రాస్తారోకో

సంస్థాన్‌నారాయణపురం, జూలై 19 (ప్రభాతవార్త



నారాయణపురం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు బుధవారం రాస్తారోకో నిర్వహించారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్క రించకుండా ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులను ఏర్పాటు చేసుకుని విధులు నిర్వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ చిలువేరు అంజయ్య, మెరుగు యాదయ్య, చంద్రకాంత్, యాదయ్య, ఈశ్వర్, మహేష్, సైదులు, వంశీ, గాలమ్మ, రవి, లక్ష్మమ్మ, వీరస్వామి, సత్తయ్య, నరసింహాచారి, సౌజన్య, సునిత, లచ్చయ్య, గాలయ్య, ప్రవీణ్ తదితరులున్నారు.

## డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన

చౌటుప్పల్, జూలై 19 (ప్రభాతవార్త



చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో బుధవారం అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. గత 2018 ఎన్నికల్లో సిఎం కేసిఆర్ చండూరులో ఇచ్చిన వాగ్దానాన్ని విస్మరించారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఉన్నత విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నియోజవకర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, నవీన్, శ్రావణ్, దిలీప్, శివ, శ్రీధర్, సాయి, చిరు, ముజాయిత్, శ్రీనివాస్ నాయక్, శివ, ఓంకార్, ప్రకాష్, వినయ్, అభిలాష్, భరత్ తదితరులున్నారు.

## బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

పెద్దవూర, జూలై 19 (ప్రభాతవార్త):

బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుసిరెడ్డి పాండురంగారెడ్డి పెద్దవూర మండలం పర్వేదుల గ్రామంలో పండ్ల మొక్కలు పంపిణీ, జ్యూట్ బ్యాగులు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్ దండా మనోహర్‌రెడ్డి, సంజీవ రెడ్డి, కేతావత్ జ్యోతిరామకృష్ణ, మాజీ కోఆపరేటివ కృష్ణారెడ్డి, ముస్తాఫా, అబ్దుల్‌కరీం, వెంకటేశ్వర్లుయాదవ్, గంగయ్య, ప్రసాద్, భాస్కర్‌రెడ్డి, కోటేష్, రమేష్‌చారి, లింగస్వామి, పర్వేదుల గ్రామస్తులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఒంటి కాలిపై గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నిరసన

పెద్దవూర, జూలై 19 (ప్రభాతవార్త):



తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు 14వ రోజు సమ్మెలో భాగంగా పెద్దవూర మండల గ్రామపంచాయతీ కార్మికులందరూ నిరసనగా ఒంటికాలిపై నిలబడి తమ సమ్మె నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండలాధ్యక్షుడు కె.మంగారెడ్డి, మండల కార్యదర్శి ఉర ప్రభాకర్, మండల నాయకులు శ్రవణ్, సంజీవ, చైతన్య, శంకర్, శ్రీను, రాజారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రా ద్వారా విద్యార్థుల ఎంపిక

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

2023 24 విద్యా సంవత్సరములో బెస్ట్ అవెలబుల్ స్కూల్ (బిఏయస్) ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకున్న యస్.పి విద్యార్థిని / విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు తెలియజేయునది డ్రా ద్వారా విద్యార్థులను ఎంపిక చేయుటకు గాను తేది 20.07.2023 రోజున ఉదయం 11 గంటలకు నిర్ణయించనైనది. మరియు డ్రా తీయు వేదిక కొన్ని అనివార్య కారణముల వల్ల మార్పు చేయనైనది. కావున దరఖాస్తు చేసుకున్న విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా అంబేద్కర్ ఆడిటోరియం (యస్‌పిటి మార్కెట్ దగ్గర) నల్లగొండ యందు హాజరు కాగలరని కోరనైనది.

## అతిథి అధ్యాపకుల దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

నల్లగొండ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పని చేసేందుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నల్లగొండ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి ఆర్.దస్రు తెలిపారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న 53 అధ్యాపకుల నియామక ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత పి.జి.లో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి 50శాతం కనీస విద్యార్హత ఉండాలని తెలిపారు. మెరిట్ ప్రాతిపదికన నియామకం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేది 24.07.2023 సాయంత్రం 5 గంటలకు నల్లగొండ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

## సిసి రోడ్డు నిర్మాణం పట్ల హర్షం

చౌటుప్పల్, జూలై 19 (ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. స్థానిక రత్నానగర్‌లోని బుడిగ జంగాల కాలనీలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన సిసి రోడ్డు నిర్మాణ పనులను బేడ బుడగ జంగాల మునుగోడు అధ్యక్షులు పస్తం గంగరాములు, మండల అధ్యక్షులు తూర్పాటి శంకర్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. నిధులు మంజూరు చేసి రోడ్డు వేయించిన ఎమ్మెల్యేకు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు తూర్పాటి నర్సింహ, పస్తం యాదయ్య, తూర్పాటి మల్లేశం, పస్తం గిరి, మౌనిక, తూర్పాటి సుగుణమ్మ తదితరులున్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

*రామన్నపేట, జూలై19 ప్రభాతవార్త*

బంగారు తెలంగాణ అని చెప్పుకుంటున్న మన రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కూడా ఉండటంలేదని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహ ఆరోపించారు. బుదవారం పార్టీ నాయకులతో కలిసి స్దానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులను పరిశీలించారు. ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో 20మంది డాక్టర్లు విదులు నిర్వహించాల్సి ఉండగా కేవలం నలుగురు డాక్టర్లు మాత్రమే పనిచేస్తున్నారని, మహిళలు రెండవ కాన్పుకు ఆసుపత్రికి వస్తే ఇతర ప్రాంతాల్లోని ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికీ 53సంవత్సరాల పైబడిన కాలంనాటి పురాతన భవనంలోనే ఆసుపత్రిని నడిపించడం భావ్యం కాదని, వైద్యరంగంలో అన్ని రకాలుగా వసతులు కల్పించడంలో దేశంలో తెలంగాణ మించిన రాష్ట్రం లేదని చెప్పుకుంటున్న ప్రభుత్వానికి రాష్ట్రంలో ఇలాంటి ఆసుపత్రులు కనిపించడం లేదా అని నిలదీసారు. ఇప్పటికైనా నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పైన శ్రద్దచూపి అధునాతన



వైద్యసౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాతాకుల అంజయ్య, తాళ్ళపల్లి సత్తిరెడ్డి, నీల యాదయ్య, నకిరెకంటి గణేష్, మీర్జా ఫజల్‌బేగ్, రాపోలు బలరాములు, పున్న వెంకటేశం, బత్తుల సత్యం దిండిగల రాములు, కొండా భీమయ్య, సాయని శేఖర్, కుర్మ మహేంధర్, పోచబోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సత్తయ్య మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, జులై 19 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన సాగర్ల సత్తయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందగా ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్. బుధవారం వారి నివాసానికి వెళ్ళి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఆయన వెంట జెనిగె కనకయ్య, మట్టిపల్లి శ్రీనివాస్, ఇట్టెబోయిన మహేశ్, మేడబోయిన రాంబాబు, నాగరాజు,జాల సైదులు, తెలుసూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

*నార్కట్‌పల్లి, జులై 19 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన యాదవ సంఘం మాజి డైరెక్టర్ సాగర్ల సత్తయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందగా నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య బుధవారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. వారి కుటుంబ సభ్యులకు రూ.20వేల ఆర్ధిక సహాయం అంజదేశారు.ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి,మట్టిపల్లి రాజు, నడింపల్లి మహేశ్, జెనిగె నాగరాజు,జాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓను సన్మానించిన ఎంపిపి,జడ్పీటిసి

*కట్టంగూర్, జూలై 19 ప్రభాతవార్త*



నూతనంగా వచ్చిన నల్లగొండ ఆర్డీఓ బుధవారం కట్టంగూర్ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయనను కట్టంగూర్ ఎంపిపి జెల్లా ముత్తి లింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్,నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మా నించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్

*మునుగోడు, జులై 19 ప్రభాతవార్త*



జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో బిసిలకు 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బిసి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖని ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవిముదిరాజ్ అన్నారు.జాతీయ జనగణనలో బిసి కుల గణన చేపట్టాలని,బిసి ఉద్యోగులకు ప్రమోషన్ లలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 27,28న చలో ఢిల్లీకి సంబంధించిన వాల్ పోస్టర్లను బుధవారం ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బిస సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదగోని నరేందర్.బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, సురగాని రాంబాబు గౌడ్, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నేరటి మల్లేష్ యాదవ్,బి.సి యువజన సంఘం జిల్లా నాయకులు అక్కెనపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి, విధుల అలసత్వం సమయపాలన లో నిర్లక్ష్యం

*మునుగోడు, జులై 19 ప్రభాతవార్త*

మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి సమయపాలన పాటించకుండా తమకు అనుకూలమైన సమయంలో గ్రామ పంచాయతీ కార్యాలయానికి హాజరవుతూ నిర్లక్ష్యం చేస్తున్నారు. కొన్ని సందర్భాలలో సకాలంలో గ్రామపంచాయతీకి హాజరైన మధ్యాహ్నానికే గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేయడం గమనర్హం.ఈ విషయమై వార్డు సభ్యులు నిలదీయగా తమ వ్యక్తిగత కారణాలు సాకుగా చూపేవారని వార్డు సభ్యులు వాపోతున్నారు. గ్రామస్తులు వివిధ పనులపై గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్ళి ఎదురు చూడవలసిన పరిస్థితి ఉంది. వివిధ సమస్యలపై పంచాయతీ కార్యదర్శికి పిర్యాదు చేసిన సమస్య పరిష్కారం చూపకుండా నెలలు గడపడం గమనించదగ్గ విషయం.గత కొద్దిరోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించడంతో గ్రామాలలో పారిశుద్ధ్య పనులు హరితహారం వివిధ కార్యనిర్వహణ రికార్డులు అలసత్వం వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం 2018 అనుసరించి పంచాయతీ కార్యదర్శి విధులు వారి బాధ్యతలు సక్రమంగా నిర్వహించేలా చూడాలని పలువురు గ్రామస్తులు మండల అధికారులను కోరుకుంటున్నారు.







## కృష్ణారెడ్డి ఆశయాల సాధనకు ప్రజా ఉద్యమాలు నిర్మించాలి

*నకిరేకల్, జూలై 19 ప్రభాతవార్త :*



గోదావరిలోయ ప్రతిఘటనోద్యమ నాయకుడు, అజ్ఞాత దళ కమాండర్, సరసనపల్లిలో బూటకపు ఎన్‌కౌంటర్‌లో అమరుడైన పజ్జూరి కృష్ణారెడ్డి ఆశయాల సాధన కోసం బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా నాయకులు అంబటి చిరంజీవి పిలుపునిచ్చారు. నకిరేకల్‌లోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో బుధవారం పజ్జూరి కృష్ణారెడ్డి 23వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మామిడోజు వెంకన్న, పుట్ట సత్యం, చెరుకు సైదులు, పుట్ట పూలమ్మ, జానపాటి దేవయ్య తదితరులు ఉన్నారు.

## వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

*నకిరేకల్, జూలై 19 ప్రభాతవార్త :*



నకిరేకల్‌లోని శ్రీనివాస కళ్యాణమండపంలో బుధవారం జరిగిన ఎమ్మార్పిఎస్ నాయకుడు మాచర్ల సైదులు మనవరాలు డోలారోహన కార్యక్రమానికి మాజి మంత్రి మోత్కుపల్లి నర్సింహ్మలు, ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగలు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి యాతాకుల అంజయ్య, మండల కార్యదర్శి మోలుగూరి సునీల్ తదితరులు ఉన్నారు.

## మత్స్య సంపద యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి

### ....శేఖర్ ముదిరాజ్

*చింతపల్లి,19జులై,ప్రభాతవార్త:*



చేపల పెంపకం చేపట్టాలనుకునే యువత ,రైతులు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవంకొండ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మోక్తాల శేఖర్ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేపల పెంపకంపై యువత ఆసక్తి చూపిస్తోందని, చేపల ఉత్పత్తి, ఉత్పాదకత , విలువ ఆధారిత ఉత్పత్తుల కోసం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం పొందవచ్చున్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా మత్స్యకారులందరికీ సబ్సిడీపై మూడు చక్రాల వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు ఈ పథకం కింద సబ్సీడిపై వస్తున్నాయని మత్సకారులంతా ధరఖాస్తు చేసుకువాలని,ధరఖాస్తు చేసుకునే వారికి పురుషులకు ఆధార్‌కార్డు, పాన్ కార్డు,బ్యాంకు పాస్ బుక్, డ్రైవింగ్ లైసెన్స్ ధరఖాస్తు ఫారం కలిగి ఉండాలని, మహిళలైతే ఆధార్‌కార్డు, పాన్ కార్డు,బ్యాంకు పాస్ బుక్,ధరఖాస్తు ఫారంతో అర్హులైన ప్రతి ఒక్కరూ ధరఖాస్తు చేసుకుని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# తెలంగాణ రైతాంగానికి రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

- రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దే
- ఉచితవిద్యుత్‌ను రద్దుచేయాలని కాంగ్రెస్ దుర్మార్గపు ఆలోచన
- రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనను వెంటనే వెనక్కి తీసుకోవాలి
- దేవరకొండ శాసనసభ్యులు రమావత్‌రవీంద్రనాయక్



**కొండమల్లేపల్లి, జులై 19 ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్‌పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రనాయక్ డిమాండ్ చేశారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు ఇస్తే సరిపోతుందని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకల గ్రామంలో రైతు వేదికలో రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దే, తెలంగాణలో ఉచిత విద్యుత్‌ను రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచనలో కాంగ్రెస్ పార్టీది అని ఆయన అన్నారు. రైతులతో పెట్టుకున్న వాళ్లకు డిపాజిట్లు రావు, రైతులను వ్యతిరేకించే కాంగ్రెస్‌కు వచ్చే ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం సాగునీరు, నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలోనే రైతులు మంచి పంటలు పండిస్తూ సుఖ సంతోషాలతో ఉన్నారని స్పష్టం చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలంటున్న రాబందులు కాంగ్రెస్, బిజెపిలను బొందపెడదాం అన్నారు. 24గంటల కరెంటిచ్చి సాగును సిఎం కాంగ్రెస్ పండుగలా మార్చితే..కాంగ్రెస్‌వాళ్ల/ రైతుల పొట్టకొట్టాలని చూస్తున్నారన్నారు. 24గంటల కరెంటు రద్దుచేసి మూడు గంటల కరెంటుమాత్రమే ఇస్తామని చెప్పడం కాంగ్రెస్ దుష్ట విధానాలకు పరాకాష్ట అన్నారు. తెలంగాణ రైతులకు ఉచిత విద్యుత్ ఊపిరిలాంటిదని, రైతుల ఊపిరిని ఆపేస్తామని, అన్నదాత ఉసురు తీస్తామని చెప్పడం కాంగ్రెస్ రాక్షస బుద్ధికి తార్కాణమన్నారు. నిన్నటిదాకా ధరణి రద్దు..రైతుబంధు వద్దూ అంటూ ఇప్పటికే రైతు వ్యతిరేక విధానాలను ప్రకటిస్తున్న కాంగ్రెస్, ఇప్పుడు ఏకంగా ఫ్రీ కరెంటు ఎత్తేస్తామంటున్న తన క్రూరమైన ఆలోచనను బయిటపెట్టుకుంటుదన్నారు. ఉచిత విద్యుత్‌కు ఉరివేసేందుకు గాంధీ భవన్ కేంద్రంగా జరుగుతున్న కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలని రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో కరువులు, కనీ న్నీళ్లు, కారు చీకట్లు, అప్పులు ఆత్మహత్యలతో అన్నదాతలు అరిగోపడ్డారన్నారు. ఆనాడు విద్యుత్ కోతలతో చాలీచాలని నాసిరకం కరెంటుతో రైతులు నరకం అనుభవించారన్నారు. కాలిపోయే మోటార్లు..పేలిపయే ట్రాన్స్ఫార్మర్లతో ఎండిన పంటలు, రైతుల ధర్నాలు, సబ్‌స్టేషన్లపై దాడులతో పరిస్థితులు దారుణంగా ఉండేవని, అలాంటి దుర్మార్గమైన పరిస్థితులు గత తొమ్మిదేళ్లుగా మారిపోయాయన్నారు. ఒక్క కరెంటే కాదు..కాంగ్రెస్ హయాంలో ఎరువుల్ని పోలీస్ స్టేషన్లలో పెట్టి అమ్మే దుస్థితి ఉండేదని, కిలో మీటర్ల దూరం క్యూలైన్లలో చెప్పులు..లాఠీచార్జీల దృశ్యాలే కాంగ్రెస్ పాలనలో ఉండేవన్నారు. వ్యవసాయాన్ని సంక్షోభం నుంచి బయిటపడేయడానికి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. సాగురంగానికి కరెంటు ప్రాణావసరం అని గుర్తించి విద్యుత్‌రంగంపై వేలకోట్లు వెచ్చించి 24గంటల ఉచిత విద్యుత్‌ను అందించిందని తెలిపారు. కాళేశ్వరం, మిషన్ కాకతీయ, ఇతర ప్రాజెక్టుల వల్ల భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగి 27లక్షల బోరుబావుల కింద అన్నదాతలు రెండు పంటలు పండించుకొని సంతోషంగా ఉన్నారన్నారు. దేశానికి అన్నంపెట్టే స్థితికి ఎదిగిన తెలంగాణ అన్నదాతను చూసి కాంగ్రెస్ పార్టీకి కళ్లు మండుతున్నాయని మండిపడ్డారు. మూడు గంటల కరెంటు చాలు అన్నవాడి మాడు పగిలేలా జవాబు చెప్పాలన్నారు. తెలంగాణ రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ దండగ అని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. రాష్ట్ర సర్కారు వ్యవసాయానికి అందిస్తున్న 24గంటల ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగించాలని, 3గంటలు వద్దు..3పంటలు కావాలని కోరుతూ బిఆర్ఎస్‌నాయకులు ప్రవేశపెట్టిన తీర్మాణాన్ని రైతుల హర్షద్వానాల మధ్య ఆమోదించారు. రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ఎస్‌టి సెల్ రాష్ట్ర నాయకులు నేనావత్‌రాంబాబు నాయక్, రమావత్ తులసీరామం, మాడ్గుల యాదగిరి, నేనావత్ శంకర్ నాయక్, నేనావత్ బలరాం, మధు నాయక్, బొడ్డుపల్లి కృష్ణ, హరికృష్ణ, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా నమోదుపై శిక్షణ : అర్డీఓ చెన్నయ్య



**మిర్యాలగూడ క్రైం, జూలై 19 ప్రభాతవార్త:** మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులతో పాటు బిఎల్ఓ యాప్ నిర్వహణపై బుధవారం బూత్ లెవల్ ఆఫీసర్స్, సూపర్‌వైజర్లకు శిక్షణ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన శిక్షణ తరగతులను మిర్యాలగూడ అర్డీఓ, ఎన్నికల అధికారి చెన్నయ్య పరిశీలించి మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఓటర్ల నమోదు కోసం స్పెషల్ సమ్మరీ రివిజన్ ద్వారా కల్పిస్తున్న అవగాహన సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాస్టర్ ట్రైనర్లచ్చే శిక్షణలో బిఎల్ఓ మీ ప్రాంతంలో ఎదురయ్యే అంశాలను అవగాహన పెంచుకోవాలని కోరారు. అనంతరం మాస్టర్ ట్రైనీ బాలాజీనాయక్ ఫామ్ 6,7,8లకు సంబధించిన ఓటర్ల నమోదు తొలగింపు చిరునామా మార్పిడి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిల్‌కుమార్, సిబ్బంది కల్పన, జానీషరీఫ్, సందీప్, సత్యనారాయణ, జమాల్, శ్యాంసుందర్, ఎస్ఎల్ఎంటి బాలు, డిఎల్ఎంటి గుడిపాటి కోటయ్యయాదవ్, అంబటి శ్రీను, రాజు, రామచంద్రు, సైదులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులను అరికట్టాలి



**శాలిగౌరారం 19 ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలపై దాడులను అరికట్టాలని దేవరకొండ మస్తాన్ అన్నారు. బుధవారం హైదరాబాదులోని బేగంపేట టూరిజం ప్లాజాలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి రాందాస్ అతకత వలేను ఆ పార్టీ రాష్ట్ర ప్రచార చైర్మెన్ పోరాటాల రామన్న ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ తెలంగాణ సామాజిక ఉద్యమ నాయకులు దేవరకొండ మస్తాన్ మర్యాద పూర్వకంగా కలిసారు. తుంగతుర్తి నియోజకవర్గంలో దళితుల, ఎస్సీ, ఎస్టీ, బిసిల పైన మైనార్టీల పైన జరిగే దాడుల గురించి అనేక సమస్యలపైన కేంద్ర మంత్రి రాందాస్ అత్త వలేకు వినతిపత్రం ఇచ్చారు. రోజు రోజుకు దళిత వర్గాలపై దాడులు పెరుగుతున్నాయని వీటిని వెంటనే అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి మనోజ్‌గౌడ్, శ్రీరాములు, హరికృష్ణ, చెర్రీ, సుధాకర్, శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ సిబ్బంది డిమాండ్లను తీర్చండి

- గ్రామాలలో సమస్యలను పరిష్కరించాలి



**నార్కట్‌పల్లి, జులై 19 ప్రభాతవార్త:** గత కొద్దిరోజులుగా గ్రామ పంచాయితీ కార్మికులు తమ న్యాయమై డిమాండ్లను తర్చాలని చేపట్టిన రాష్ట్రవ్యాప్త నిరవధి సమ్మెపట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారి డిమాండ్లను వెంటనే తర్చాలని, వారి కోరికలు న్యాయపరంగానే ఉన్నాయని , ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం కుంటుపడిపోతుందని వారి సమస్యలను వెంటనే పరిష్కరించడానికి ఏకగ్రవతీర్మాణాన్ని ప్రభుత్వానికి అందజేయాలని ఎంపిటిసిలు మరియు సర్పంచ్‌లు కోరారు.బుధవారం నార్కట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి ఈ మేరకు చేసిన తర్మానాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎఫ్‌టిఎల్ భూములకు సర్వే నిర్వహించి శాశ్వత హద్దురాళ్ళను ఏర్పాటు చేయాలని,చెర్వుగట్టు నార్కట్‌పల్లి, గోపలాయిపల్లి గ్రామాలలో చెరువులలో అక్రమ తవ్వకాలను అరికట్టాలని, ఎవరూ మట్టిని తవ్వకుండా చూడాలని, ఐదు ఎకరాలకు మించి భూమియున్న రైతులకు కూడా రైతు బంధు అందడం లేదు కావున ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి వారికి రైతు బంధు అందజేశారు.322 సర్వే.నెంలో 6 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని, అక్కెనపల్లిలో 939 సర్వే.నెం లో ఉన్న ప్రభుత్వ భూమిని అన్యాకాంత్రం కాకుండా చూడాలని ఆయన కోరారు.వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, కొంపల్లి సైదులు, శంకర్ తదితరులు తమ తమ పరిధిలోని సమస్యలను సమావేశంలో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## తుఫానులోను కొనసాగుతున్న జేఏసీ దీక్షలు

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలం రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలంటూ 12 గ్రామాల జేఏసీ బుధవారం తుఫాను వానలోను కొనసాగించారు. పొట్టిమర్రి వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న జేఏసీ సభ్యులు మాట్లాడుతూ.. మండలం ప్రకటించే వరకు మడమ తిప్పమని అన్నారు. రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ.. 344వ రోజు బుధవారం చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు, చల్లురి చిన్న పోచయ్య, ఎలగందుల, శ్రీనివాస్, కటకం నగేష్, కటకం శివ, కటకం ప్రశాంత్, గోళి కిరణ్, కటకం గణేష్, మహేశ్వరం, గణపురం నర్సింహులు, లెల్లెపాటి పాపిరెడ్డి, ఎండి.హుసేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, ఆడెపు శ్రీశైలం, అన్ని గ్రామాల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే రైతులు సంతోషంగా ఉన్నారు

- ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి



**వలిగొండ, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే ముఖ్యమంత్రి కేసిఆర్ పరిపాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు. బుదవారం మండలంలోని పొద్దుటూరు రైతు వేదిక క్లస్టర్‌లో లింగరాజుపల్లి, నాతాళ్లగూడెం, మందాపురం, ఎదుల్లగూడెం, పొద్దుటూరు గ్రామాల రైతులతో వ్యవసాయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతన ముఖ్యమంత్రి కేసిఆర్ దేశానికే తెలంగాణ విత్తన కర్మాగారం కావాలని, రైతులను బలోపేతం చేసేందుకు రైతు బంధు, రైతు భీమా, 24 గంటలు ఉచిత కరెంటు అందించిన ఘనత కేసిఆర్ అని అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలు తెలంగాణ వ్యవసాయం వైపు చూస్తున్నారని తెలంగాణ దేశానికి విత్తన కర్మాగారంగా మారిందని అన్నారు. రైతులు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు కరెంటు లేక, నీళ్ళు లేక, ఎరువులు లేక గిట్టుబాటు ధర లేక అప్పులు చేసి ఆత్మహత్యలు చేస్తున్న సంఘటనలు జ్ఞాపకం చేసుకుంటే కండ్లల్లో నీళ్ళు తిరుగుతున్నాయని అన్నారు. ఇప్పుడు రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. అనంతరం పొద్దుటూరు సర్పంచ్ భర్త నర్సింహా అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రైతు జిల్లా కో.ఆర్డినేటర్ పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, బొడ్డుపల్లి ఉమా, సాలిపురం సాగర్‌రెడ్డి, బొడపట్ల జాన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటే లక్ష్యం చేరుకునేలా చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:**
అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటే లక్ష్యం చేరుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఏపిఓలతో హరితహారం, సంపద వనాలు, ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, ఇంటింటికి మొక్కలు పంపిణీ, నాటుట మొదలగు అంశాలపై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటికి మొక్కలు పంపిణీ నాటించే కార్యక్రమము వారం రోజులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గుర్తించిన స్థలాలలో మొక్కలు నాటడానికి మండల స్థాయి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఎంపిడిఓలు వద్ద ఫారెస్ట్, మున్సిపాలిటీ మొక్కల లక్ష్యం తప్ప మిగితా అన్ని ప్రాంతాలలో మొక్కలు నాటడానికి అవసరమైన అన్ని రకాల నివేదికలు, రిపోర్టులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి గ్రామపంచాయితీలలో డైలీ రిపోర్టులు, ఇంకుడు గుంతలు, మొక్కలు, చెల్లింపులు ఒకే రకంగా ఉండాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వరాదని సూచించారు. బృహత్‌పల్లే ప్రకృతి వనాలు, పల్లెప్రకృతి వనాలలో ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటించాలని అధికారులను కోరారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులు సమగ్ర వివరాలను స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కుష్బూగుప్తా, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిఆర్‌డిఓ కాలిందిని, డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నిబంధనల పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు

### మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :**
జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యస్.పి. కె. అపూర్వరావు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిసిట్యూట్ నందు నల్లగొండ పట్టణంలోని యంవిఆర్ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఇంచార్జి ఆర్ఐ సంతోష్ విద్యార్థులకు వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలకు గురి కాకుండా పాటించాల్సిన నియమాల పట్ల అవగాహన పెంచుకోవాలని ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన ఉండాలని అప్పుడే ప్రమాదాలకు గురి కాకుండా ఉండవచ్చని, విద్యార్థులకు రోడ్డు సంకేతాలు, లేన్ క్రమశిక్షణ, డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యత, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ మరియు డ్రైవింగ్ నైపుణ్యాల గురించి సిమ్యులేటర్ మొబైక్ సహాయంతో వివరించారు. ఈ కార్యక్రమంలో యస్ఐ సంపత్, ఏఎస్ఐ జహంగీర్, హెడ్ కానిస్టేబుల్ కాంతారావు, కానిస్టేబుల్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.





## పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్



**దేవరకొండ,19జులై,ప్రభాతవార్త:**
గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి,దేవరకొండ మాజి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ డిమాండ్ చేశారు.తమ డిమాండ్ల సాధనకోసం పంచాయితీ కార్మికులు పట్టణంలోని స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు వామపక్ష కార్మికసంఘాల ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మెకు బుధవారం ఆయన సంఘీభావం తెలిపి సమ్మెలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తూ పంచాయితీ కార్మికలకు తీరని అన్యాయం చేస్తున్నదని విమర్శించారు.పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు,హామీలు నెరవేరేంతవరకు వారికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.ప్రతి ప్రభుత్వ శాఖలో వివిద కేటగిరీల ఉద్యోగ వ్యవస్థ ఉంటుంది కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం అందర్నీ మల్టీపర్పస్ విధానంలోకి తీసుకువచ్చి కార్మికుల జీవితాలతో ఆడుకుంటుందని బాలునాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో జరిగే ప్రభుత్వ పనులలో గ్రామ పంచాయితీ కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రభుత్వం చేపట్టే పలు కార్యక్రమాలను గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామాలలో విజయవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. మురుగు కాలువలలో పనిచేస్తూ అనారోగ్యాన్ని లెక్క చేయకుండా చాలీచాలని వేతనాలతో జీవనాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు.మురుగును చూస్తే చీదరించుకునే రోజులలో మురుగునీటితోపాటు వ్యర్థాలను పరిశుద్ధ పనులలో నిత్యం చేస్తూ తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా కృషి చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులను పర్మినెంటు చేయడంతో పాటు వారు కోరే న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించడం ప్రభుత్వం బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. గత 14రోజులుగా పంచాయితి కార్మికులు సమ్మె చేస్తున్నప్పటకీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు.లేని పక్షాన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆంధోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఆయన వెంట టిపిసిసి సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, జిరాజ్‌ఖాన్,భవాని పవన్‌కుమార్, యూనుస్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఉమెర్, రమేష్ నాయక్,గిరి,యాదయ్య,మల్లేష్, కుమార్‌నాయక్ ,శేఖర్,సాగర్,సలీంచ రాజు,సుభాష్, తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన ఉండాలి



**నాగారం 19 ప్రభాతవార్త**
సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ముత్తయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని అపరిచిత వ్యక్తులు ఫోన్లు చేసి తమ బ్యాంక్ వివరాలు, ఏటిఎం పిన్ నెంబర్లు, ఓటిపిలు, వ్యక్తిగత సమాచారం అడిగితే ఇవ్వరాదన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి కాల్స్ వస్తే హెల్ప్ లైన్ నెంబర్ 1930, లేదా 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే షీ టీమ్స్ మహిళల భద్రత రక్షణ, 100 డైల్, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్. 1930 టోల్ ఫ్రీ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వెంకయ్య, అప్సర్, ఎల్లయ్య, గ్రామస్తులు హుస్సేన్, వెంకన్న, భాను, చంటి, సురేష్, సైదులు, ఉప్పలయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 517.60 అడుగులకు చేరిన సాగర్ జలాశయ నీటిమట్టం

**నాగార్జునసాగర్, జులై 19, ప్రభాతవార్త:**
నాగార్జునసాగర్ మంగళవారం సాయంత్రానికి 517.60 అడుగులకు చేరింది. సాగర్ జలాశయం పూర్తి నీటిమట్టం 590 అడుగులు కాగా కనీస నీటిమట్టం 510 అడుగులు. సాగర్ కుడి, ఎడమ ప్రధాన విద్యుత్ కేంద్రాలకు నీటి విడుదల లేదు. ఎస్ఎల్‌బిసి ద్వారా 1350 క్యూసెక్కువే నీటి విడుదల జరుగుతుంది.

## జిల్లా వార్షిక రుణ ప్రణాళిక విడుదల

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:**
జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2023 24ను ఆర్‌బిఐఎల్‌డిఓ విభవ్ విడుదల చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో 8937కోట్లతో రూపొందించిన వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం మొత్తం లక్ష్యం రూ. 8937కోట్లు ఉండగా, ఇందులో పంట రుణాలు రూ. 4909.19కోట్లు, టర్మ్‌లోన్ రూ. 2266.22కోట్లు, సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలకు రూ.821.64కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగంలకు రూ. 438.31కోట్లు, ప్రాధాన్యేతేతర రంగంకు రూ. 501.65 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్‌లు వివిధ రంగాలకు కేటాయించిన లక్ష్యంను సాధించాలన్నారు. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఆర్థిక అక్షరాస్యత శిబిరాలను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. గత సంవత్సర అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనుబంధరంగాలకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోలేదని, కాబట్టి ఈ సంవత్సరం అన్ని బ్యాంకులు ఈ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డియం శ్రామిక్, గృహ నిర్మాణ పిడి రాజ్‌కుమార్, నాబార్డు డిడిఎం వినయ్ కుమార్, పిడి మెప్మా కరుణాకర్, వ్యవసాయశాఖ జెడి సుచరిత, బ్యాంకర్లు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.






# పంటల సాగు ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం విఫలం

## -మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

*మిర్యాలగూడ రూరల్, జూలై 19 ప్రభాతవార్త*

పంట సాగు ప్రణాళిక నమోదులో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అఖిలభారత కిసాన్‌సభ జాతీయ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ అధికారంలోకి వచ్చాక దేశ వ్యాప్తంగా వ్యవసాయరంగం సంక్షోభంలో పడిందన్నారు. దేశంలో విస్తృత వనరులున్నా పాలకులు సద్వినియోగం చేసుకోవడంలో విఫలమవుతున్నారన్నారు. తక్కువ సాగు భూమి ఉన్న అమెరికా, చైనా లాంటి దేశాలు పంటల సాగులో ముందు వరుసలో ఉండగా ప్రభుత్వ ప్రోత్సాహం కరువై దేశంలో ఏటా 13వేల మంది వరకు ఆత్మహత్య



చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డబ్బీకార్ మల్లేష్, వెంకటేశ్వర్లు, రవినాయక్, గౌతమ్‌రెడ్డి, పరుశురాములు, మంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం విజయవంతం చేయాలి

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల టాస్క్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 20న జాతీయ నులిపురుగల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ భూక్యాసుశీల రవీందర్‌నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. 1 నుండి 19 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని సూచించారు. మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 7వ తేదీ నుండి అక్టోబర్ 17వ తేదీ 2023 వరకు మండలంలో ఎవరైనా పిల్లలు ఏడు టీకాలను తీసుకుని వారిని గుర్తించి వారికి తిరిగి ఇవ్వడమే ఈ కార్యక్రమానికి ముఖ్య ఉద్దేశ్యమని



అన్నారు. ఎంపీడీవో మానె ఉమాదేవి, తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎంఈవో జంగిటి కృష్ణ, పిహెచ్‌సీ డా.సుదీర్‌రెడ్డి, డాక్టర్లు రుచిరా, శ్రీవాత్సవ్, రాహూల్‌కుమార్‌గౌడ్, రాహూల్, సీహెచ్‌వో రాజయ్య, పీహెచ్ఎన్ బిస్మిల్లా బి, ఏఎన్ఎంలు ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు అందించడమే బీఆర్ఎస్ లక్ష్యం

*మోత్కూరు, ప్రభాతవార్త :*

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల క్షేమమే తన క్షేమమని తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మోత్కూరు మండలం సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ .. గత రెండుసార్లుగా ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు అధికారులకు ఎలాంటి అసౌకర్యం కలిపించకుండా పనిచేశానని, మరింత మెరుగైన సేవలందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మోత్కూరు మండలం బీసీ కుల వృత్తుల వారు 417 మంది ధరఖాస్తులు చేసుకోగా 413 మంది కులవృత్తుల సభ్యులలో మొదటి విడతగా మోత్కూరు మండలానికి 71 మందికి లక్ష రూపాయల సాయం చేయనున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గానికి 11 వందల దళిత యూనిట్లు ఇవ్వనున్నామని దశల వారీగా వారి మంజూరు చేస్తానన్నారు. చెక్ డ్యాంలు, ఇరిగేషన్ కాలువలు, మున్సిపాలిటీ రోడ్డు నిర్మాణానికి అధిక డబ్బులు వెచ్చించి నిర్మాణాలు పూర్తి చేస్తానని తెలిపారు. మోత్కూరు ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో జడ్పీటీసీ గోరిపల్లి శారద సంతోష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకుబ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, ఎంపీడీవో మనో హర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పుష్పలక్ష్మి, వ్యవసాయాధికారి స్వప్న, సీడీపీవో రూబీ, పశుగణాభివృద్ధి ఏడీఏ వెంకటేశ్వర్లు, ఎంఈవో శ్రీధర్, ఎలక్ట్రిక్ సీటీ ఏఈ హస్సేన్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ప్రభుత్వ వైద్యాధికారి హేమంత్, పాలడుగు సర్పంచ్ యాదయ్య, పొడిచేడు సర్పంచ్, మధు, ముష్పట్ల సర్పంచ్ పైళ్ల విజయ, ఎంపీటీసీ లక్ష్మణాచారి, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# రైతు వేదికలు ప్రభుత్వ కార్యాలయాలా

*వలిగొండ, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన రైతు వేదికలు ప్రభుత్వ కార్యాలయాల లేక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల అని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. బుధవారం స్థానిక ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటలు నాణ్యమైన కరెంటు అందించడం లేదని, రైతులకు గిట్టుబాటు ధర అందించకుండా రైతు రుణమాఫీ చేయకుండా రైతులను మభ్యపెట్టి మోసం చేస్తున్న పార్టీ దేశంలోనే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నాగార్జున సాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందని, ఇప్పటికే ధాన్యం అమ్మిన రైతులకు డబ్బులు ఇవ్వని అసమర్ధ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న తీరుకు ఆకర్షితులై పట్టణానికి చెందిన బేడ బుడగ జంగాల యువతకులు 30 మంది డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి అనిల్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, ఎంపీపీ నూతి రమేష్‌రాజు, సమదేవ్, కాసుల వెంకన్న, కొండూరు సాయి, సామ రాంరెడ్డి, ఎస్కే రసూల్, పులిపల్పుల రాములు, బద్ధం సంజీవరెడ్డి, బండారు నర్సింహారెడ్డి, చెలిదే నాగేశ్వర్, ఉలిపె మల్లేశం, పర్వతం, నర్సింహా, కళ్ళెం సాయిలు, ఎదురుగట్ల నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.



## నైట్‌హాల్ట్ బస్సును యధావిధిగా కొనసాగించాలి

*మోత్కూరు, ప్రభాతవార్త :*

నల్లగొండ నుండి మోత్కూరుకు నైట్‌హాల్ట్ బస్సు లేకపోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బీఆర్ఎస్ఎస) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నైట్ హాల్ట్ బస్సు గతంలో నార్కట్‌పల్లి నుండి మోత్కూరుకు కొనసాగి ప్రస్తుతం దాదాపు ఏడాది నుండి రద్దు కావడంతో విద్యార్థులు, ప్రజల దృష్ట్యా ఈ మేరకు ఆ బస్సును వెంటనే మళ్ళీ పునఃరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్‌యాదవ్, బయ్యని రాజు, అవిశెట్టి అవినిమల్లు, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు సీ.హెచ్.స్వామి, నర్సింహా, శంకర్, తదితరులు పాల్గొన్నారు.






## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

*త్రిపురారం,19జూలై,ప్రభాతవార్త:*

జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు,ఉన్న ఊరికి ఏదో చేయాలనే తపనతో ఆపన్నులకు,అభాగ్యులకు,బాధితులకు అండగా ఉంటానని సామాజిక కార్యకర్త మేకల వెంకట్ అన్నారు. మండలంలోని తన స్వగ్రామమైన దుగ్గేపల్లిలో ఇటీవల అనారోగ్యానికి గురైన ఏఎంసి మాజీ డైరెక్టర్ గుడుగుండ్ల శ్రీను కుటుంబానికి బుధవారం 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి దివంగత మాజీ సర్పంచ్ మేకల శ్యాంసుందర్ జ్ఞాపకార్థం తాను ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఆయన వెంట కోటి, మహేష్,శేఖర్, రవి,శివ,తదితరులు ఉన్నారు.



## గెస్ట్ లెక్చరర్ పోస్టులకు ఆహ్వానం

*మిర్యాలగూడ క్రైం, జూలై 19 ప్రభాతవార్త*

పట్టణంలోని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాల నందు ఖాళీగా ఉన్న గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బిక్షమయ్య బుధవారం తెలిపారు. తెలుగు-1, కామర్స్-2, కంప్యూటర్ సైన్స్-1 పోస్టులకు నెట్, సెట్ పిహెచ్‌డిలతో పాటు బోధనా అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 22న 5గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

*త్రిపురారం,19జూలై,ప్రభాతవార్త:*

మండలంలోని పెద్ద దేవులపల్లి గ్రామానికి చెందిన అంబటి బిక్షం,పెద్దబోయిన కోటమ్మ కుటుంబాలను బుధవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి పరామర్శించి ,మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటానన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి సర్పంచ్ ఠాగూర్ బాల్‌రాణిబాయి, ఎంపిటిసి గట్టు యాదగిరి,ఉపసర్పంచ్ సింగం వెంకన్న, నాయకులు ఆలంపల్లి జానయ్య,రాజారాం సింగ్, నాగేందర్,కూరపాటి సైదులు,బాస్కర్, బాలకృష్ణ, సంతోష్,ఖలీల్, సూరయ్య, తదితరులు ఉన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాలకు పట్టుకొమ్మలు

*వలిగొండ, ప్రభాతవార్త :*

గ్రామపంచాయతీ కార్మికులు గ్రామంలోని ప్రజలను కాపాడే పట్టుకొమ్మలని, అలాంటి వారిని ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గపు చర్య అని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మెకు మద్దతుగా బుధవారం స్థానిక శివసాయి ఫంక్షన్‌హాల్‌లో అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ .. కార్మికులు నిరంతరం గ్రామప్రజల ఆరోగ్యాల రక్షణ, వారి ఆరోగ్యాలకు చెక్క చేయకుండా కాపాడే వారిని అధిక జీతాలు అందించి మౌళిక వసతులు కల్పించేది పోయి వారిని ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నించారు. వారి చాలీచాలని జీతాలలో ఇబ్బందులు పడుతుంటే ఆ జీతాలు సమయానికి అవ్వడం దద్దమ ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. వారి అవసరాల నిమిత్తం రూ.50వేలు అందించారు. ఈ కార్యక్రమంలో సీపీయం, సీపీఐ, అఖిలపక్ష నాయకులు పంచాయితీ కార్మికులు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల నిరసనకు ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల ఐలయ్య

ఆలేరు, జూలై 19, ప్రభాతవార్త: ఆలేరు

మండల కేంద్రంలో పంచాయితీ కార్మికులు సమ్మెకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బీర్ల ఐలయ్య బుధవారం రోజున మద్దతు తెలిపి వారి నిరసనకు ఆర్థిక సహాయ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి గ్రామ పంచాయితీ సిబ్బందికి వేతనాల పెంపు, పర్మినెంట్ చెయ్యాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయితీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె కొనసాగుతున్న ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. జీవో నెంబర్ 60 ప్రకారం జీతలు, ప్రమోషన్లు అని తెలంగాణ వస్తే మన బ్రతుకులు మారుతాయనుకుంటే ఏ వర్గానికి లబ్ది చేకూరలేదన్నారు. తెలంగాణ వస్తే ధర్నా రాస్తారోకోలేవని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా రాస్తారోకోలు, ధర్నాలు ఉన్నాయని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లు వచ్చేవరకు కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల



అశోక్, పట్టణ అద్యక్షులు ఎంఏ ఏజాజ్, సింగల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుళ్ల నర్సింహులు, అంగడి ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ జైన్, పోరల సతీష్, వల్లపు ఉప్పలయ్య, వెంకటేష్, మార్క్ పాల్గొన్నారు.




# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పెన్‌పహాడ్, జూలై 19 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్నలు కోరారు. గ్రామపంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ గదిలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, మల్టీపర్పస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కారోబార్‌ల వేతనాలను జీవో 60 ప్రకారం రూ. 19500 చెల్లించాలని, ప్రతి కార్మికుడిని పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి నకిరేకంటి నర్సయ్య,



సహాయ కార్యదర్శి దోసపాటి విజయకుమార్, ఎల్లమ్మ, మట్టయ్య, సైదులు, లక్ష్మయ్య, గోపాల్, ఉపేందర్, విఘ్నేష్, భిక్షం, వెంకటమ్మ పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

ఆలేరు, జూలై 19, ప్రభాతవార్త:



ఎడతెరిపు లేకుండా కురుస్తున్న బారీ వర్షాలకు ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం కోసం అధికారులతో కలిసి ఆలేరు మున్సిపల్ తెలుసుకొని పరిష్కారం కోసం అధికారులతో కలిసి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మున్సిపల్ కమిషనర్ చక్రపాణి, వార్డులలో పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ బీఆర్ఎస్ పార్టీ యూత్ అద్యక్షులు పూల శ్రవణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కూతాటి అంజన్, బీఆర్ఎస్ యువజన నాయకులు ఎండి ఫయాజ్, ఎస్‌కే మహమూద్, జింకల భరత్, తదితరులు పాల్గొన్నారు.

# భాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

సూర్యాపేట కల్చరల్, జూలై 19 ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్(రెవిన్యూ)గా ఎ. వెంకట్‌రెడ్డి బుధవారం భాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్‌కు చేరుకుని భాధ్యతలు చేపట్టారు. ముందుగా ఆయన కలెక్టర్ ఎస్. వెంకట్రావ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్‌కు స్వాగతం పలికి పరిచయం చేసుకున్నారు. సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్‌గా కొనసాగిన ఎస్. మోహన్‌రావు బదిలీ కాగా ఆయన స్థానంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ అర్బన్ ల్యాండ్ సీలింగ్ హైద్రాబాద్‌లో కొనసాగిన వెంకటరెడ్డిని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్‌గా ప్రభుత్వం ఇటీవల బదిలీ చేసింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ ఎ. వెంకట్‌రెడ్డి బుధవారం ఇక్కడకు చేరుకుని భాధ్యతలు స్వీకరించారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ప్రభాతవార్త, సూర్యాపేట



జిల్లాలోని ప్రజా సమస్యలతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అదనపు కలెక్టర్(రెవిన్యూ) ఎ. వెంకటరెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పదవీ భాధ్యతలు చేపట్టిన ఆయనను బుధవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తనను సన్మానించిన ఉద్యోగులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పట్ల సావధానంగా ఉంటానని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చుని, వాటిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జానిమియా, దున్నా శ్యామ్, జిల్లా నాయకులు ఆకాశ్‌వర్మ, అనంతరావు, అశోక్, బాలాజినాయక్, రమేష్, కిషన్, సతీష్, రామారావు, హుస్సేన్, లోక్య, కోటేశ్వరరావు, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి: మోత్కుపల్లి జ్యోతి

ఆలేరు, జూలై 19, ప్రభాతవార్త:

ఆలేరు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి అన్నారు. బుధవారం



స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్ పర్సన్ మోత్కుపల్లి జ్యోతి అధ్యక్షతన తొలిసారి పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె డైరెక్టర్లతో పలు అంశాలపై చర్చించారు. సమావేశానికి ముందు మార్కెట్ కమిటీ సిబ్బంది పరిచయ కార్యక్రమం జరిగిందని చెప్పారు. అనంతరం సిబ్బంది చైర్మలకు డైరెక్టర్లకు ఘనంగా సన్మానం చేశారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘనంగా సన్మానం

ఆలేరు, జూలై 19, ప్రభాతవార్త:



ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల నూతనంగా ఎన్నికైన మోత్కుపల్లి జ్యోతిప్రవీణ్‌ను ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రహదారి బంగ్లాలో శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక నాగరాజు, జిల్లా ఉపాద్యక్షులు సంగిస్వామి, మాజీ ఎంపీటీసీ బాకీ ఆనందం, బాకీ శ్రీను, కందుల స్వామి, రామచర్ల సిద్దులు, సంసన్, సుధాకర్, కృష్ణ, బోగారం మురళి, తిరుమలేష్, కందుల రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా ఉంటా బీర్ల ఐలయ్య

మోటకొండూరు ప్రభాతవార్త:

ప్రజల సేవయే నా అంతిమ లక్ష్యమని ప్రజలకు అండగా ఉంటా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య అన్నారు. మండల పరిధిలోని మాటూరు గ్రామంలో బుధవారం బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఆయన వాటర్ క్యాన్లు పంపిణీ చేసి, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు బీర్ల ఐలయ్యకు మాటూరు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గంలో ఎక్కడ ఎవరికి ఏ ఆపద వచ్చినా సేవ చేయడానికి నేను ముందున్నాని బీర్ల ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేష్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ గంగాపురం మల్లేష్, మాజీ ఎంపీపీ వీసం వెంకటేశ్వర్లు, బ్లాక్ అధ్యక్షులు యాదగిరి గౌడ్,



ఆలేరు ఎంపీపీ అశోక్, యాదగిరిగుట్ట మాజీ టౌన్ అధ్యక్షులు గుండ్లపల్లి భరత్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్య సాగర్, సీనియర్ నాయులు మదర్ గౌడ్, రఘునాధ రాజు, శీల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## -బీజేపీ కిసాన్ మోర్చా డిమాండ్

భువనగిరి ప్రభాతవార్త:

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బుధవారం యాదాద్రి భువనగిరి కలెక్టర్ కార్యాలయములో కేసీఆర్ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ఈవోకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించారని, రైతులకు రావలసినటువంటి అన్ని సబ్సిడీలను ఎత్తేసి రైతుబంధు ఒక్కటే ఇస్తున్నాడని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రూ.లక్ష రుణమాఫీ హామీ నాలుగున్నర సంవత్సరాలుగా అదేవిధంగా ములుగుతుందని, ఎలక్షన్స్ సమీపిస్తున్నా కూడా ఆయనకు చలనం లేదని, రైతులపై ప్రభుత్వానికి ఎన్నిసార్లు మెమోరండం ఇచ్చినా ఈ విషయంపై నిమ్మకు నీరెక్కినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వడమటి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులతో కట్టించవలసిన రైతు బీమా ప్రీమియంను విస్మరించాడని, రూ.లక్ష రుణమాఫీ ఏకకాలంలో చేయాలని, పంట నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీ రూ.10వేలను చెల్లించాలని, రైతుబంధు పడిన వెంటనే బ్యాంకర్లు రూ.లక్ష రుణం కోసం అయినటువంటి మిత్తిని తీసుకుంటున్నారని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పట్నం శ్రీనివాస్, సత్యనారాయణ, పకీర్ రాజేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఉమాశంకర్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బోరెడ్డి పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులు మంద నరసింహ, తాళ్ల భాస్కర్‌రెడ్డి, కార్యదర్శులు మల్లేష్, బొల్లు నరసింహ, భువనగిరి 21వ వార్డు కౌన్సిలర్ విజయకుమర్, పట్నం కపిల్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పాండురంగారెడ్డి, భగవంతు రెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీరాములు, సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, బిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు.







## యాదాద్రి సన్నిధిలో విమాన గోపురానికి రూ.5లక్షల విరాళం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ విమాన గోపురం తయారీకి రూ.5లక్షల విరాళంగా ఆలయ సూపరింటెండెంట్ సురేందర్‌రెడ్డికి అందించిన పోచంపల్లి మండలం జూలూరు గ్రామానికి చెందిన వన్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బొమ్మిరెడ్డి రవీందర్‌రెడ్డి

# తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మన సంస్కృతి కార్యక్రమం

భువనగిరి ప్రభాతవార్త:

తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో కథ చెప్తారా ఊకొడతాం అనే కార్యక్రమము భువనగిరి శ్రీవాణి విద్యాలయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొని మన పురాణ గాథలు, మన ధర్మముకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా ప్రాజెక్ట ఆఫీసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాలు పిల్లలతో మన సంస్కృతి పట్ల వారికి అవగాహన కలగడమే కాకుండా వారు ధర్మబద్ధంగా ఎలా జీవించాలో కూడా నేర్చుకునే వీలు కలుగుతుందని తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడో బహుమతులను జూనియర్, సీనియర్ విభాగాలుగా అందించారు. విభాగంలో మొదటి బహుమతిగా వి.మనస్విని ఐదవ తరగతి జీనియస్ స్కూల్, ద్వితీయ బహుమతి శ్రీవర్షిత మూడవ తరగతి విజ్ఞాన్ స్కూల్, తృతీయ బహుమతి అన్విత రెడ్డి ఐదవ తరగతి జీనియస్ స్కూల్ విద్యార్థులు బహుమతులు పొందడం జరిగింది.



సీనియర్స్ విభాగంలో మొదటి బహుమతిగా కే.మాధుర్య 9వ తరగతి గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, ద్వితీయ బహుమతి ఎం.స్వరహాసిని పదవ తరగతి జీనియస్ స్కూల్, తృతీయ బహుమతి ఎస్.రాణి గంజ్ హై స్కూల్ విద్యార్థులు బహుమతులను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టి.ఉమేష్ శర్మ, ఎం.భీష్మాచార్య, మాధవరెడ్డి, బోనగిరి సత్యనారాయణ, కదురు రమేష్‌బాబు న్యాయ నిర్ణయితలుగా వివరించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు కోళ్ల ప్రవీణ్ గుప్తా, జిల్లా ఇన్చార్జ్ బాలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరునియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురడం ఖాయం

తుర్కపల్లి, ప్రభాతవార్త :



రాబోయే ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, సుధగాని హరిశంకర్‌గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలంలోని గంధమల్ల, వీరారెడ్డిపల్లి, తిర్మాలపురం, ఎన్.జీ.బండల్, కోనాపూర్, వాసాలమర్రి, కొండాపురం, దయ్యంబండ తండా, శ్రీనివాసపురం గ్రామాలలో బీజేపీ పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం కోసం సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రధాని నరేంద్రమోదీ 9 సంవత్సరాల్లో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రతి ఇంటిఇంటికి తిరిగి వివరించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో నియోజకవర్గంలో బీజేపీ గెలుపు ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ముదిరాజ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పెండెం నర్సింహులు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బీమారం నర్సింహ్మ, సీనియర్ నాయకులు జక్కుల వెంకటేష్‌యాదవ్, దయ్యంబండ తండా సర్పంచ్‌మాలోత్ శ్రీను, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు వి.వెంకటేష్, బీనారం కనకయ్య, గోనె క్రిష్ణ, బూత్ అధ్యక్షులు రామచంద్రం, దుదుక బాబు, పాలబోయిన మహేశ్, చీకోటి కనకయ్య, బచ్చలి గోపి, తాటికొండ నర్సింహులు, ఎశబోయిన నాగరాజుయాదవ్, జక్కుల నర్సింహులు, చిన్న, కనకయ్య, వంకడోతురాము, బోలు నర్సింహ, నాంసాని కుమార్, కుంభం సాయి, మాడిశెట్టి శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాల ద్వారానే కార్మిక హక్కులు కాపాడుకోవాలి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్య ఉద్యమాల ద్వారా పోరాడి కార్మిక హక్కులను సాధించుకోవచ్చని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బుధవారం యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని మున్నూరుకాపు భవనంలో సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ తరగతుల సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. స్వాతంత్రానికి ముందు నాటి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను నేడు దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో కార్మిక వర్గానికి అత్యంత ప్రమాదకరంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చేందుకు కుట్రలు పందుతున్నదని మండిపడ్డారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం పూర్తి మద్దతు ప్రకటిస్తూ కార్మిక వర్గాన్ని మోసం చేస్తున్నదని ఆరోపించారు. నరేంద్రమోదీ, కేసీఆర్ ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ చట్ట సభలలో అనుకూలంగా మాట్లాడడం ప్రజలను, కార్మిక వర్గాన్ని మోసం చేయడమేనని అన్నారు. అనేక ప్రభుత్వాలు కార్మిక వర్గానికి హామీలు గుప్పించే అమలు చేయకుండా మోసం చేస్తున్నాయని ఆరోపించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 20న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆగస్టు 9, 10వ తేదీలలో మహా పడావ్ క్రమంలో భాగంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ఆందోళన కార్యక్రమానికి అన్ని వర్గాల కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా తరగతులకు సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా, సుబ్బూరి సత్యనారాయణ, తుర్కపల్లి సురేందర్, గొరిగె సోములు, మాయ కృష్ణ, బోడ భాగ్య, గడ్డం ఈశ్వర్, ప్రీమియం యూనియన్ కార్యదర్శి పుప్పాల గణేష్, సిఐటియు జిల్లా నాయకులు గణపతి రెడ్డి, పొట్ట యాదమ్మ, బొడ్డుపల్లి వెంకటేశం, పోతరాజు జహంగీర్, రాధారపు మల్లేష్, వరలక్ష్మి, లలిత తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్టలో రోడ్డు ప్రమాదం .. వ్యక్తి మృతి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట సిఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం 5 గంటల సమయంలో పెద్ద కందుకూరు సమీపంలో బొంత శ్రీనివాస్ (40) సంవత్సరాల గుండ్రంపల్లి గ్రామం నెక్కొండ మండలం వరంగల్ జిల్లాకు చెందిన వ్యక్తి వలిగొండ నుండి నెక్కొండకు వెహికల్ నెంబర్ టీఎస్ 24 టీ 5674 మహేంద్ర బొలెరో ట్రావెల్ ట్రక్‌లో పోతున్న సమయంలో నిద్ర మత్తులో చెట్టును ఢీకొని అక్కడికక్కడే చనిపోయాడు. తనతోపాటు ఉన్న ఇలియాస్ అనే వ్యక్తికి గాయాలు కాగా అతనిని ఆలేరు ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం బొంత శ్రీనివాస్ మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

## కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికుల సమ్మె బుధవారానికి 13వ రోజుకు చేరుకుంది. పంచాయతీ కార్మికులు మండల అధ్యక్షులు పల్లెపాటి లక్ష్మీనరసింహ మాట్లాడుతూకార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, వేతనాలను పెంచాలని, తమ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని అన్నారు. మండల ఉపాధ్యక్షులు ఎరకల స్వామి, ప్రధాన కార్యదర్శి కసరబోయిన శ్రీశైలం యాదవ్, కోశాధికారి తూటి కృష్ణ, ప్రచార కార్య దర్శి బుషి శేఖర్, ధానావత్ మల్లేష్, ము ఖ్యాబాలాజీ రాజు,కార్యవర్గ సభ్యులు వలుగుల ప్రశాంతి, భువనే శ్వరి, ప్రభాకర్, పోచమ్మ, భాగ్యమ్మ, యాదమ్మ, వరమ్మ, ఆంజనేయులు, కిష్టయ్య, ఆశీర్వాద్, మహేష్, పాల్గొన్నారు.



# గ్రామపంచాయితీ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరణ చేయాలి

మేళ్ళచెరువు జూలై 19 (ప్రభాతవార్త)

స్థానిక మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం జరిగిన 14వరోజు గ్రామపంచాయితీ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె శిబిరంలో సిఐటియు జిల్లా బాధ్యులు, మండల సిపిఎం కార్యదర్శి పట్టెపు సైదులు మాట్లాడుతూ గ్రామపంచాయితీలలో పని చేస్తున్న ఉద్యోగులందరినీ వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని, వేతనాలు పెంచాలని, జివో.నెం.60 ప్రకారం గ్రామపంచాయితీ ఉద్యోగులకు పురపాలక కార్మికుల మాదిరే వేతనాలు ఇవ్వాలని, అర్హులను సహాయ పంచాయితీ కార్యదర్శులుగా నియామకం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ సమ్మెశిబిరంలో సంఘ అధ్యక్షులు అన్నెపంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జునరావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడె సత్యం, చినపంగు కోటయ్య, చలమల వెంకటేశ్వర్లు, సాదా వెంకన్న, కేతవరపు సైదులు, ఉపేందర్, కిరణ్, నాగరాజు, సీతమ్మ,



భూలక్ష్మి, మరియమ్మ, వనిత, రాణి, జ్యోతి,మోషయ్య, వీరయ్య, సైదాతోపాటు అన్ని గ్రామపంచాయితీల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# కామన్ సివిల్ కోడ్ రాజ్యాంగ విలువలకు విరుద్ధం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 19 (ప్రభాతవార్త)

కేం ద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తామంటున్న కామన్ సివిల్ కోడ్ రాజ్యాంగ సూత్రాలకు విలువలకు విరుద్ధమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో జరిగిన సిపిఐసూర్యపేట జిల్లా సమితి రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వంభారతదేశంలో మనుసూత్రాల ఆధారంగా పరిపాలన జరిగిందని, బ్రిటిష్ పరిపాలన అనంతరం దేశం స్వాతంత్ర్యంసాధించిన తర్వాత విభిన్న ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని, ఆ రాజ్యాంగంలో ప్రతి మతానికి ప్రత్యేకతలు ఉన్నాయని వాటిని స్వేచ్ఛగా ఆచరించుకోవచ్చని రాజ్యాంగం తెలిపిందన్నారు. ఆ రాజ్యాంగ సూత్రాలకు తూట్లు పొడుస్తూ బిజెపి కామన్ సివిల్ తీసుకురావడాన్ని సిపిఐ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. కామ్రేడ్ మధుకర్ మాట్లాడుతూ మార్క్సిజం ప్రపంచంలో దోపిడి ఉన్నంతకాలం ఉంటుందన్నారు. సమకాలీన సమాజంలో ధనిక, పేద తారతమ్యాలు అధికమయ్యాయని,దీనిని పోగొట్టి సమానత్వాన్ని సాధించాలంటే కమ్యూనిజమే మార్గమన్నారు. కామ్రేడ్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు అనుగుణంగా విధానాలను రూపొందిస్తూ ప్రభుత్వ సంస్థలను, ఆస్తులను ప్రైవేట్‌రంగ సంస్థలకు కట్టబెడుతుందన్నారు. కామ్రేడ్ సింగు నర్సింహారావు మాట్లాడుతూ దేశంలో దేశభక్తి పేరిట హక్కులను కాలరాస్తున్నారన్నారు. సిపిఐజిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జాతీయ మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, పాలకూరి బాబు, ధూళిపాల ధనుంజయనాయుడు, ఉస్తేల నారాయణరెడ్డి, మండల వెంకటేశ్వర్లు, బద్దం కృష్ణారెడ్డి, అనంతు మల్లీశ్వరి, పోకల వెంకటేశ్వర్లు, బత్తిని హనుమంతరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, కొప్పోజు సూర్యనారాయణ,మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఓటరు జాబితా రూపొందించాలి

## - తహసిల్దార్ వి.సరిత

నేరేడుచర్లటౌన్ జూలై 19 (ప్రభాతవార్త)

ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు నియమ నిబంధనలతో ఓటరు జాబితా రూపొందించాలని నేరేడుచర్ల తహసిల్దార్ వి.సరిత పేర్కొన్నారు. బుధవారం నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన బిఎల్‌వోలకు ఓటరు నమోదుపై నిర్వహించిన శిక్షణ సమావేశంలో మాట్లాడుతూ బిఎల్‌వోలు బాధ్యతాయుతంగా పక్కప్రదింగా ఓటరు జాబితాను తయారు చేయాలన్నారు. జాబితా తయారులో ఎలాంటి తప్పులు జరగకుండా పూర్తి పారదర్శకంగా రూపొందేలా కృషి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా వ్యవహరించే బిఎల్‌వోలకు ప్రతిఅంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ కమలాకర్, నేరేడుచర్ల డిప్యూటీ తహసిల్దార్ నలబోలు స్రవంతిలు ఓటర్ నమోదుకు ఉపయోగించే 16రకాల పత్రాలపై




అవగాహన కల్పించారు. అక్టోబర్ 1, 2005కు ముందు పుట్టిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు పొందేందుకు అర్హత ఉంటుందన్నారు. నూతన ఓటరు నమోదు, కుటుంబంలో వేర్వేరు బూత్‌లలో ఓటు హక్కు పొంది ఉన్న వారందరినీ ఒకేబూత్‌పరిధిలో తీసుకురావడం తదితర అంశాలపై బిఎల్‌వోలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఆర్‌ఐనర్సయ్య, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# 260 కేజీల నల్లబెల్లం పట్టివేత

హుజూర్‌నగర్ జూలై 19 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ ఎక్సైజ్ శాఖ ఎస్ఐలు, సిబ్బంది దాడులు జరిపి 260 కేజీల బెల్లం, 5 లీటర్ల సారాయిని పట్టుకున్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జగ్గయ్యపేట నుండి హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలం కొత్తతండాకు బెల్లం, సారాయిని ఆటోలో తరలిస్తుండగా కొత్త తండా శివారులో హుజూర్‌నగర్ ఎక్సైజ్‌శాఖ ఎస్ఐలు దివ్య, వెంకన్న, సతీష్‌లు సిబ్బందితో కలిసి దాడులు చేసి బానోతు హుస్సేన్, జానులను అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి 260 కేజీల బెల్లం, 3 లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకున్నారు. మరోవ్యక్తి బాణోతు బాల తన బైక్‌ను



వదిలి పరారు కాగా పరారైన వ్యక్తి వదిలివెళ్లిన బైక్, రెండు లీటర్ల సారాయిని స్వాధీనపరుచుకున్నారు.

# నులి పురుగుల నిర్మూలనపై శిక్షణ

మోటకొండూరు (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నిర్మూలన దినం జూలై 20వ తేదీన ఉన్న సందర్భంగా ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు, అంగన్వాడీ టీచర్లకు వైద్యాధికారి డాక్టర్ విజయ్ బుధవారం శిక్షణ ఇచ్చారు. గురువారం మండలంలోని అన్ని స్కూల్స్, కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాలలోని 1-19 సంవత్సరాల పిల్లలు 2972 మందికి



నులిపురుగుల నిర్మూలన మాత్ర ఆల్బెండజోల్ వేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, నర్సయ్య, సుగుణ, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

# ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం ..

చింతలపాలెం జూలై 19 (ప్రభాతవార్త)



రైతు పండించే ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని శివగంగా లిఫ్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి, కెసిఆర్ దృష్టికి తీసుకు వెళ్లిన తర్వాతనే లిఫ్ట్‌ను పరిశీలించి ఇంజనీరింగ్ బృందాలను పంపించి వేల ఎకరాలకు నీరందేలా కృషి చేశామని తెలియజేశారు. మరమ్మతుల కొరకు రూ.1కోటి 3లక్షల నిధులు కేటాయించి లిఫ్ట్ మరమ్మతులు జరిపి రైతులకు నీరందేలా చేస్తున్నామన్నారు. రైతులను ఆదుకునే ప్రభుత్వం ఒక్క బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. రైతు లేనిదే దేశం లేదనే నినాదంతో సిఎం కెసిఆర్ దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, మహిళలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం..

చింతలపాలెం జూలై 19 (ప్రభాతవార్త)



మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం అని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గత కొన్నిరోజుల క్రితం ఆంధ్ర ప్రాంతం లోని వీరవల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన షేక్ మతీన్ కుటుంబ సభ్యులను బుధవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంతో మాట్లాడి మృతుల కుటుంబాలను ఆదుకుంటామని, యువకులు మృతి చెందటం దురదృష్టకర సంఘటన అన్నారు. చేతికి అంది వచ్చిన యువకులు మృతి చెందటం అత్యంత బాధాకరమన్నారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్సను అందించేలా వైద్యులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు.

# కృష్ణానది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చింతలపాలెం జూలై 19 (ప్రభాతవార్త)



కృష్ణానది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ హరీష్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్రంలో రానున్న మూడు రోజులు వర్షాలు బాగా కురిసే అవకాశం ఉన్నందున కృష్ణానది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎగువ ప్రాంతాల నుండి నీరు దిగువకు వస్తూ వరద ఉధృతిపెరగవచ్చన్నారు. ముఖ్యంగా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరిక చేశారు. ఏ గ్రామంలోనైనా వర్షాల కారణంగా ఇబ్బంది కలిగినట్లయితే వెంటనే సమాచారం అందించాలన్నారు.

# సిఎం కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

తుంగతుర్తి 19 ప్రభాతవార్త

ఈ నెల 24న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే సిఎం కెసిఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కిషోర్ నివాసంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలం నుంచి 3 వేల మందిని తరలించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి, నాయకులు కటకం వెంకటేశ్వర్లు,



శ్రీనివాస్, యాదగిరిగౌడ్, రమేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, దుర్గయ్య, యాదగిరి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల పుస్తకాలను బహూకరించిన పూర్వ విద్యార్థులు

నాగారం 19 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ గ్రంథాలయానికి 2018-19 ఇంటర్మీడియట్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు బుధవారం పోటీ పరీక్షల పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కుంట రమేష్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ గ్రంథాలయానికి పూర్వ విద్యార్థులు రూ.15,000 విలువ గల పోటీ పరీక్షల పుస్తకాలు, స్టడీ చైర్స్ బహూకరించడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో పూర్వ విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షల పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బత్తుల లోకేష్‌గౌడ్, ధనుంజయగౌడ్,



ఉపాధ్యాయులు రమేష్, కరియప్ప, మానసవీణ, కర్ణాకర్, నాగరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

అడ్డగూడూరు 19 ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం అడ్డగూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దర్శనాల అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మండల అభివృద్ధి భాగంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రైతాంగానికి సాగునీటి కొరత తీర్చేందుకు గోదావరి నీళ్లు అందించే ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. తొర్రూర్ వలిగొండ హైవే నిర్మాణం పూర్తయితే రవాణా మార్గం మెరుగుపడుతుందన్నారు. అడ్డగూడూరు నూతనంగా ఏర్పడిన మండలం అయినప్పటికీ అభివృద్ధి పరంగా బాగానే ఉందని తెలిపారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువెళ్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మొదటగా డి.రేపాక గ్రామంలో బిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి బైరి లింగయ్య గౌడ్ తండ్రి బైరి నర్సయ్య గ్రామ యూత్ అధ్యక్షులు రాపోలు యాదగిరి నానమ్మ



ఇటీవల మృతి చెందగా మృతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి జ్యోతి అయోధ్య, వైస్ ఎంపిపి పురుషోత్తంరెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ వెంకటేశ్వర్లు, ఎంపిటిసి కో ఆప్షన్ సభ్యులు ఆంటోని, తహసీల్దార్ దశరథనాయక్, ఎంపిడిఒ చంద్రమౌళి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మహేంద్రనాథ్, సత్యంగౌడ్, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిల్లంచర్ల మేఘమాల మృతికి పలువురు నివాళులు

జాజిరెడ్డిగూడెం 19 ప్రభాతవార్త



అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన చైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్ తల్లి మేఘమాల అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యనయ యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కడియం రామచంద్రయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జిల్లా నాయకులు ఉపేందర్ వేరువేరుగా సందర్శించి భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

తుంగతుర్తి 19 ప్రభాతవార్త



సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డుపై బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు మల్లెపాక రవిందర్, డిటిఎఫ్ మండల అధ్యక్షులు ఉమర్, టిఎస్టీపి మండల బాధ్యులు అనుముల శ్రీను మాట్లాడుతూ సిపిఎస్ వల్ల ఉద్యోగులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండవ పిఆర్సీ కమిటీని నియమించి జూలై 1 నుంచి మధ్యంతర భృతి ప్రకటించాలని కెజిబివి గురుకులాల టీచర్లను రెగ్యులర్ చేయాలని ఉపాధ్యాయుల బదిలీలను వెంటనే చేపట్టాలని అన్నారు. ఐటి మినహాయింపు పరిమితి 8 లక్షలకు పెంచాలన్నారు. అపరిష్కృతంగా పేరుకుపోయిన ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, హరీష్, రాజు, నవీన్, ప్రసాద్, మల్లయ్య, నరసింహ, భిక్షం, ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి




# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జాజిరెడ్డిగూడెం 19 ప్రభాతవార్త



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ ఆదేశాల మేరకు మండల పరిధిలోని గోపాల్‌రెడ్డి నగర్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలు, హరితహారం, సీజన్ వ్యాధులపై ప్రజలకు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

తిరుమలగిరి 19 ప్రభాతవార్త

దామెర లక్ష్మీనరసింహారావు జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్



ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బుధవారం బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంద పద్మారెడ్డి మాట్లాడుతూ పేదలు సహాయం చేయాలనే సంకల్పంతో లయన్స్ క్లబ్ సభ్యులు ఉన్నారని ఇవే కాకుండా అనేక కార్యక్రమాలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగానే రోగులకు పండ్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్‌కుమార్, డాక్టర్ వందన, లయన్ సభ్యులు వెంకటేశ్వర్లు, రామచంద్రన్‌గౌడ్, సిహెచ్ఓ బిచ్చునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రాజు కుటుంబానికి పరామర్శ

తిరుమలగిరి 19 ప్రభాతవార్త

నెల్లుట్ల రాజు తండ్రి సోమయ్య మంగళవారం రాత్రి విద్యుత్ షాక్‌లో మృతి చెందిన సంఘటన వోటు చేసుకుంది. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు కందుకూరి లక్ష్మయ్య, లింగాల సురేష్ ఉన్నారు.



# పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

నాగారం 19 ప్రభాతవార్త

మామిడిపల్లి గ్రామంలో ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం కొనుగోలు చేసిన భూమిని పంపిణీ చేసి పట్టాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కడియం కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 23 ఏళ్ల క్రితం ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు సర్వే నెం.9లో 6 ఎకరాల ఇండ్ల స్థలాన్ని కొనుగోలు చేసి నేటికి ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన స్థలంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు వ్యకాస నాయకులు భిక్షం, పుల్లయ్య, పరందాములు, పద్మ, మహేశ్వరి, లక్ష్మి, శ్రీను, సిఐటియు మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాము, మహేందర్, సోమక్క పాల్గొన్నారు.

# మూడు గంటల కరెంటు కావాలా..24గంటల కరెంట్ కావాలా






## కాంగ్రెస్‌తీరుపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే చిరుమర్తి

*కట్టంగూర్, జూలై 19 ప్రభాతవార్త*

రైతులు మూడు గంటల కరెంట్ కావాలా 24గంటలు ఉచితంగా కరెంట్‌ను అందజేసే ప్రభుత్వం కావాలనో తేల్చుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని రైతువేదికలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే చిరుమర్తి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యుత్ సరఫరాపై కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారాన్ని ప్రతి ఒక్క రైతు తీవ్రంగా ఖండించాలన్నారు. నేడు తెలంగాణాలో రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సిఎం కెసిఆర్ అన్ని చర్యలు తీసుకున్నారన్నారు. రైతులకు రైతు బీమా, రైతుబంధు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన దేశంలోనే ఆదర్శంగా నిలిచిన మహనీయుడు సిఎం కెసిఆర్ అన్నారు. రైతులకు మూడుగంటలు కరెంట్ ఇస్తే చాలు మూడు ఎకరాల భూమిని వ్యవసాయం చేయొచ్చు అని మాట్లాడిన పిసిసి చీఫ్ రైవంత్ రెడ్డికి రైతులు బుద్ధి చెప్పాలన్నారు. రైతులకు సిఎం కెసిఆర్ అన్ని రకాలుగా మేలు చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు రెండుమార్లు ఓడించినా బుద్ధిరాలేదన్నారు. తెలంగాణలో మూడోసారి వచ్చేది కూడా బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశలు అడియాసలేఅన్నారు. రైతులు ముక్తకంఠంతో బిఆర్ ఎస్‌కు మద్దతు పలుకుతున్నారన్నారు. ఈ సమావేశంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు,ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పాల డుగు హరికృష్ణ, చిట్యాల రాజిరెడ్డి, బీరెల్లి ప్రసాద్, వడ్డె ఎసి సైదిరెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, పెద్దఎత్తున రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన చామకూర అమరేందర్‌రెడ్డి

*మోటకొండూరు ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో ఇటీవల మరణించిన నెల్లుట్ల లక్ష్మి వార్డు మెంబర్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ చామకూర అమరేందర్‌రెడ్డి బుధవారం వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎస్.మొగులయ్య, వార్డు సభ్యులు ఎం.వేణు, కుమార్, ఎస్సీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు బి.మహేష్, కే.బిక్షపతి, కే.నర్సింగరావు, ఎన్.రామచంద్రు, కందుల ఆనందం, జి.యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు రెన్యువల్‌కు నిధులు మంజూరు

*మోటకొండూరు ప్రభాతవార్త:*



మండల పరిధిలోని వర్టూర్ నుండి మాటూరు వరకు బిటి రోడ్డుకు రెన్యువల్ కోసం రూ.కోటి మంజూరు చేసిన ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మోటకొండూర్ జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, మండల ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ ఇల్లందు మల్లేష్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, మాటూరు సరపనంచ్ స్వప్న స్కైలాబ్, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ బైరోజ్ వెంకటచారి, మండల సెక్రటరీ జనరల్ ఎర్ర మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, అంబాల శీను, మండల యూత్ అధ్యక్షులు బీస కృష్ణంరాజు, మాటూరు గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల స్వామి, మండల యూత్ సెక్రటరీ జనరల్ పన్నాల నవీన్‌రెడ్డి, మండల విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు బండి సాయి, మంగ శ్రీను, బొట్ల ప్రశాంత్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఎండగడతాం

*గుండాల ప్రభాతవార్త:*



ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని బీజేపీ రాష్ట్ర నాయకులు, ఆలేరు మాజీ మార్కెట్ చైర్మన్ పడాల శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర నాయకులు సూదగని హరిశంకర్ గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్‌లు హెచ్చరించారు. మండలంలోని అంబాల, బండ కొత్తపలిబ్ల, వస్తాకొండూర్, తుర్కల షాపురం, రామారం, పెద్ద పడిశాల గ్రామాల్లో నిర్వహించిన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రైతుల రుణమాఫీ చేయడంతో పాటు అర్హులైన వారందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బండ కొత్తపెల్లి, అంబాల గ్రామాల నుంచి పలువురు కార్యకర్తలు, నాయకులు బీజేపీ పార్టీలో చేరారు. వారికి ఆయన కండువా వేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరాఠీ బీరప్ప, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేశ్ గౌడ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కోడెల రవి, మండల కార్యదర్శి ఎర్రగొల్ల నర్సింహ్మ, బూత్ అధ్యక్షులు గంగాపురం రామకృష్ణ గౌడ్, మూల శేఖర్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, ననొబోతు రాజు, పురుగుల నరేష్ యాదవ్, గడ్డం దయాకర్, నర్రాముల బాలకృష్ణ, జోగు మల్లేష్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ సిఐగా రంగ కృష్ణ

*రాజాపేట ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన రంగ కృష్ణ గౌడ్ ప్రమోషన్‌పై అడిషనల్ సర్కిల్ అన్‌స్పెక్టర్‌గా గజ్వేల్ పోలీస్ స్టేషన్ బదిలీ అయ్యారు. సిద్దిపేట జిల్లా ములుగు ఎస్ఐగా పనిచేస్తున్న రంగ కృష్ణ విధుల్లో చక్కటి ప్రతిభ కనబరచడంతో ఆయనకు ప్రమోషన్ వరించింది. మంగళవారం పలువురి బదిలీల కార్యక్రమంలో భాగంగా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మల్టీజోన్ -1 హైదరాబాద్ చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రంగాకృష్ణ గజ్వేల్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రమోషన్‌పై రంగ కృష్ణ బదిలీ అయ్యారు.




## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

*డిండి, జూలై 19 ప్రభాతవార్త*



మండలకేంద్రానికి చెందిన వేముల రమేష్ అనే యువకుడు మృతి చెందడంతో డిండికి చెందిన చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాగా డిండికి చెందిన 28మంది సభ్యులతో ఏర్పాటైన చేయూత ఫౌండేషన్ నిరుపేదలు మృతిచెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న విషయం విదితమే. ఈ కార్యక్రమంలో పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యుమ్,పొట్టబత్తిని వెంకటేశ్,నూనె జనార్దన్, కొట్ర మధు, కొంపల్లి వేణుగోపాల్, దుబ్బ రవి,గౌస్, గుర్రం శేఖర్, పులిజాల రమేష్, మునగపాటి శ్రీను, కాసుల ద్రోణాచారి, చింతపల్లి నరేష్, బికుమండ్ల రంగయ్య, కటికర్ల లింగమయ్య, పొలం శ్రీను, బుషిపాక గోవర్దన్,మల్లేశ్, నూకం అంజనేయులు,అలి వెల్డింగ్, మహేష్, సింకారు సైదా పాల్గొన్నారు.

## 14వ రోజుకు చేరుకున్న పంచాయతీ కార్మికుల సమ్మె

*కట్టంగూర్, జూలై 19 ప్రభాతవార్త*



రాష్ట్రవ్యాప్తంగా గత పద్నాలుగు రోజులుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె పరిష్కారం కోసం ప్రభుత్వం తమ న్యాయ మైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా నాయకురాలు కాసర్ల స్వప్నారెడ్డి, మండలశాఖ అధ్యక్షులు పొన్న అంజయ్య లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట జరుగుతున్న దీక్షలో వారు పాల్గొని మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్స్ విధానమనేది కార్మికుల శ్రమను దోచుకునేందుకు వెట్టికి ప్రభుత్వం పెట్టిన మరో పేరు అన్నారు. క్యాడర్ల వారీగా 16వేల నుండి 27వేల వరకు వేతనాలను నిర్ణయిస్తూ ప్రతి ఉద్యోగికి పది లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌తోపాటు, ఎవరైనా గ్రామ పంచాయతీ కార్మికులు మరణిస్తే 10లక్షల నష్టపరిహారాన్ని చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్హత ఉన్న పంచాయతీ కార్మి కులను సహాయ గ్రామపంచాయతీ కార్యదర్శిగా, జూనియర్ అసిస్టెంట్‌గా, ఆఫీస్ సబార్డినేట్ గా నియమాంకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తాటి కొండయ్య, కానుగు వెంకన్న, పల్లె జానయ్య, భాగ్యరేఖ, గుడుగుంట్ల వెంకటయ్యగౌడ్, మేడి వెంకన్న, రత్నం, నర్సింగ్ శ్రీనుగౌడ్, రాంబాబు, ఏకుల యాదమ్మ, మేడి మైసయ్య, మేడి లక్ష్మమ్మ, గిరి, పున్నంరాజు వెంకన్న పాల్గొన్నారు.

# రైతు వేదికలు రైతుల కోసమా, పార్టీకోసమా ?

### ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ లీడర్లు
### చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఆఫీసర్లు
### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రతిపక్షాలు

*చింతపల్లి,19జులై,ప్రభాతవార్త:*

కేంద్ర,రాష్ట్రా ప్రభుత్వాల నిధులతో చింతపల్లి మండల కేంద్రంలో వేదికలు నిర్మించారు.వీటిల్ల రైతులకు మీటింగ్ పెట్టి వారి సాదక బాధకాలు తెలుసు కోవాలని ప్రభుత్వం గైడెన్స్ ఇచ్చింది.భూముల స్వభావాన్ని బట్టి ఏ సీజన్‌లో ఏ పంట సాగు చేయాలి,ఏపంటకు డిమాండ్ బాగా ఉంటుంది,కొత్త పద్దతులు,కొత్త వంగడాలు, మార్కెటింగ్ తదితర అంశాలపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని సూచిం చింది. కానీ వ్యవహారం ఇందుకు భిన్నంగా నడుస్తోంది.ఇప్పటివరకు ఒక్క వేదికలో కూడా రైతులకోసం మీటింగ్‌లు పెట్టకుండా ,బిఆర్ఎస్ పార్టీ సమావేశాలు మాత్రం యధేచ్ఛగా కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు బుధవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవానికి రైతు వేదికలు అగ్రికల్చర్ ఆఫీసర్ల ఆధీనంలో ఉండాలని, కానీ తాళాలు బిఆర్ఎస్ లీడర్ల చేతిలో ఉంటు న్నాయని ,ఎవరికీ సమాచారం ఇవ్వ కుండా ఎప్పుడు పడితే అప్పు డు వేదికలను ఓపెన్ చేసి మీటింగులు పెడు తున్నారని, అన్నీ తెలిసినా ఆఫీసర్లు చప్పుడు చేయక పోవడం విడ్డూరంగా ఉంద న్నారు. అధికారులు ఎమ్మెల్యే ఒత్తిడితోనే సైలెంట్‌గా ఉంటు న్నట్లు తెలు స్తోంద న్నారు. రైతు వేదికలను టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతి పక్షపార్టీలను తిట్టడం కోసం రైతువేదికలలో పెద్దఎత్తున మీటింగ్ పెట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అదేవిదంగా ఇతర పార్టీలవారు కూడా రైతులకోసం మీటింగ్‌లు పెట్టుకుంటారంటే ఈ రైతువేదికలు ఇస్తారా అని ఒకసారి ఆలోచించు కోవాలి, ప్రతి పక్ష పార్టీలు కూడా మీటింగ్‌లు పెట్టుకున్నప్పుడు ఈ రైతువేదికలు ఇవ్వాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంగి రేకుల నాగభూషణం డిమాండ్ చేశారు.రైతులకోసం కట్టిన రైతు వేదికలు ప్రభుత్వ కార్యా లయా లలో మీటింగులు ఎంటని ఓ పక్క రైతు సంఘాల నాయకులు ,అధికార పార్టీ నేతల తీరుపై బిజెపి, కాంగ్రెస్ ప్రజా సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.కాగా గ్రామాలలో రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం కోసం చింతపల్లి మండలంలో క్లస్టర్‌కు ఒక రైతు వేదికలు నిర్మించారు.ఈ రైతు వేదికలలో రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన శాస్త్రవేత్తలను సమ కూర్చకుండా రైతువేదికలను ఉత్సవ విగ్రహాలుగా మార్చి పార్టీ స్వలాభాలకు వినియో గించు కుంటున్నా రని ఆవేధన చెందారు.



# అధికారులపై ఆగ్రహించిన జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, జులై 19 ప్రభాతవార్త*

మండల అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు కూడా సమన్వయంగా పని చేసి నార్కట్‌పల్లి మండలాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపాలని నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్యసమావేశానికి వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు.గత 3 నెలలుగా మండలంలోని వివిధ గ్రామాలలో విద్యుత్ సమస్యలు పరిస్కృతం చేయాలని వరుసగా సూచనలు చేస్తున్నా సమస్యలు పరిష్కారం కాకపోవడమే కాకుండా వాటిని వివరించడానికి విద్యుత్ శాఖ ఏఈ సమావేశానికి రాకపోవడంతో ఏడితో చరవాణిలో ఆయన మాట్లాడి ఏఈ వైఖరి పట్ల అసహనం వ్యక్తం చేశారు, నిర్లక్ష్యంగా వ్యవహిరంచడంపట్ల ఆగ్రహించి వచ్చే సమావేశంలోగా అన్ని సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు.రోడ్డు భవనాల శాఖ వారు రోడ్ల మరమ్మత్తుల దృషా ్ట్య ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వీలైనంత త్వరగా రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.వర్షాకాలం కావడంతో రోడ్లపై గుంతలు పడి నారు నిలిచి వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేలా చూడాలని వారు అన్నారు. వాతా వరణ మార్పుల దృష్ట్యా గ్రామాలలో పారి శుధ్యానికి సంబం ధించి తగు చర్యలు తీసు కోవాలని వైద్య శాఖకు సూచించారు.వర్షాలలో ప్రబలే అంటు వ్యాధులు, జలుబు జ్వరాలు వంటి వ్యాధులు వ్యాపించ కుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మె నేపధ్యంలో ఇతర సిబ్బందిని ఏర్పాటు చేసి పనులు జరిగేలా చర్యలు చేపట్టాలని వారు సూచించారు.హరిత హారం, మన ఊరు మన బడి,వంటి కార్యక్రమాల అమలును పర్యవేక్షించాలని, గృహలక్ష్మి, రైతులబంధు, రైతు భీమా పధకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిచి అన్ని ప్రభుత్వ పధకాలు అర్హులకు చేరేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.అన్ని గ్రామాలలో కూడా వివిధ సంఘాలకు చెందిన ఆత్మగౌరవ భవనాల నిర్మానాలను చేపట్టడమే కాకుండా అన్ని గ్రామాల్లో కూడా రోడ్డు డ్రైనేజీల పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధిని చేపట్టి మండలాన్ని అన్ని రంగాలలో కూడా ము ందుండి ఆదర్శ మండలంగా తర్చిద్దిడానికి అందరూ కలిసి కృషి చేయాలని అన్నారు. సమావేశంలో వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, ఎమ్మార్వో, ఎంపిడిఓ, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయాన్ని దండగ చేసిన పాపం కాంగ్రెస్‌దే

### ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*చింతపల్లి,19జులై,ప్రభాతవార్త:*

వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని, మూడు గంటలు కరెంటు ఇస్తే సరిపోతుందని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆపార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం అని,వ్యవసాయాన్ని దండుగ చేసిన పాపం కాంగ్రెస్‌దే అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. వ్యవసాయానికి 3గంటల కరెంటు ఇస్తే సరిపోతుందని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం చింతపల్లి మండలం నేల్వాలపల్లి గ్రామంలో రైతువేదికలో రైతుల సమావేశంలోఆయన పాల్గొని మాట్లాడుతూ ఒకప్పుడు కరెంటు కష్టాలకు కారనం కాంగ్రెస్‌అని, అసమర్థ దుష్ట పాలన వల్ల రైతుల ఆనాడు అరిగోస పడ్డారని అన్నారు.అందుకే ఆ పార్టీకి ప్రజలు చరమగీతం పాడారు అయినా ఇంకా బుద్ధిరాలేదని అని మండిపడ్డారు. వ్యవసాయానికి 3గంటల కరెంటు చాలటం వ్యవసాయం గురించి తెలిసినోడు మాట్లాడే మాటలేనా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలతో రైతులు నవ్వుకుంటున్నారని ,నవ్వుల పాలైన ఆ పార్టీని పాతాళంలో పాతిపెట్టాలని అన్నారు.కోతలు లేని నాణ్యమైన కరెంటు అందిస్తే పంటలు బాగా పండి, రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తూ రైతును రారాజును చేసిన ఘనత సిఎం కెసిఆర్‌ది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి చింతపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ,నెల్వాలపల్లి గ్రామ సర్పంచ్ గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాల్ వ్యవసాయ మారెనకట్ కమిటి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి.ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు,ధళిత బంధు జిల్లా సభ్యులు మాస బాస్కర్, మండల బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్; ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిరాల కృష్ణయ్య, మహిళా అధ్యక్షురాలు పున్రెడ్డి సుమతిరెడ్డి, ఎంపిటిసి బూర్గు ధనమ్మ, బిఆర్ఎస్ నాయకులు ఉడుత అక్రమ్ యాదవ్, కుంభం శ్రీశైలం గౌడ్, దండేటికార్ ప్రసాద్, ఈరటి మల్లేష్, కేశగోని రవీందర్, రమారావు, దాసరి తిరుపతయ్య, ఆదిరాల కృష్ణయ్య, గంటెల ఆంజనేయులు,బిచ్చ నాయక్, పాపయ్య,బొడ్డుపల్లి కృష్ణ,శిమర్ల శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి అవకాశాలను
# పెంపొందించుకోవాలి

*చిట్యాల, జులై 19 ప్రభాతవార్త*



అందుబాటులోని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలను పె ంపొందించుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాలలో ప్రొద్దుటూరు శ్రీనివాస్, కిరణ్‌కుమార్‌లు ఏర్పాటు చేసిన రాఖీ తయారీ కేంద్రాన్ని బుధవారం ఆయన బిఆర్ఎస్ నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాఖీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉపాధి అవకాశాలను కల్పించబోతున్న పీజెఆర్ రాఖీ తయారీ కేంద్రం నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మెండే సైదులు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, పందిరి గీత రమేష్, సిలివేరు మౌనిక శేఖర్, రెముడాల లింగస్వామి, బిఆర్ఎస్ నాయకులు వనమా వెంకటేశ్వర్లు, గుండెబోయిన సైదులు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి జిట్ట చంద్రకాంత్, యువజన విభాగం అధ్యక్షుడు చిత్రగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో జరిగిన అక్రమాలను విచారణ చేయాలని డిఎస్ఓ కి వినతిపత్రం

*గుర్రంపోడ్,జులై 19, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండల కేంద్రంలోని పిఏసిఎస్‌లో ధాన్యం కొనుగోలులో జరిగిన అక్రమాల గురించి నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిసిఓని, డిఎస్ఓని, డియంని గుర్రంపోడ్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కలిసి ధాన్యం కొనుగోలులో జరిగిన అక్రమాలను విచారణ చేసి నష్టపోయిన రైతులకు తిరిగి వారి అకౌంట్‌లో డబ్బులు వేయించాలని మరియు అక్రమాలకు పాల్పడిన గుర్రంపోడ్ పిఏసిఎస్ చైర్మన్ పై మరియు అధికారులపై విచారణ జరిపించి చట్టరిత్యీ చర్యలు తీసుకోవాలని వెంటనే రైతులకు తగిన న్యాయం చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిఎస్ఓని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుర్రంపోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగుళ్ళ సర్వయ్య, మండల వర్కింగ్ ప్రసిడెంట్ సూదిని జగదీశ్వర్‌రెడ్డి, కొప్పుల్ ఎంపిటిసి ఆవుల వెంకన్న, బుడ్డరెడ్డిగూడెం సర్పంచ్ బొమ్మ శ్రీనివాస్, ఎక్స్ ఎంపిటిసి అయితగోని శంకర్, ధైద పిచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రసిడెంట్ కమతం జగదీశ్వర్‌రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఆంగోత్ గణేష్ నాయక్, మండల నాయకులు అన్నపర్తి శివాజీశర్మ, మెగావత్ మోహన్ నాయక్, ములకలపల్లి గ్రామ అధ్యక్షులు మండలి లింగయ్య, యూత్ నాయకులు ధైద పృధ్వీ చందా కరుణాకర్‌రెడ్డి, మర్రెడ్డి నరేందర్‌రెడ్డి, బొల్లం సత్యనారాయణ, వందనపు చింటూ, ఆవుల మహేష్, ంం, సతీష్ నాయక్, గోరుకంటి మహేష్ తదితరులున్నారు.